పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 46 | సోమవారం 18-5-2026 | పేజీలు 12 | వెల 5/-

## సుప్రీం జడ్జీల సంఖ్య పెంపు

**34 నుంచి 38కి పెరగనున్న సంఖ్య**

**సవరణ చట్టానికి రాష్ట్రపతి ఆమోదం**

**న్యాయ వ్యవస్థ బలోపేతానికి కీలక నిర్ణయం**



**న్యూఢిల్లీ, మే 17: మీడియా టుడే**
దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును మరింత బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచేందుకు రూపొందించిన సవరణ చట్టానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రస్తుతం ఉన్న జడ్జీల సంఖ్య 34 నుంచి 38కు పెరగనుంది. సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య సవరణ చట్టం--2026కు రాష్ట్రపతి ఆమోదం తెలిపిన విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ వెల్లడించారు. కేంద్ర క్యాబినెట్ ప్రతిపాదనను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. జడ్జీల సంఖ్య పెంపునకు సంబంధించిన ప్రతిపాదనకు ఈ నెల 5న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించింది. అనంతరం దీనిని రాష్ట్రపతికి పంపగా, ఆమె అధికారికంగా ఆమోదం తెలిపారు. దేశవ్యాప్తంగా సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం కీలకంగా మారింది. కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంలో అదనపు జడ్జీల నియామకం సహాయపడుతుందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు న్యాయవాదులు, న్యాయమూర్తులు స్వాగతిస్తున్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వికాస్ సింగ్ మాట్లాడుతూ, జడ్జీల సంఖ్య పెంపు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అంశమని తెలిపారు. అయితే సంఖ్య పెంపుతో పాటు మౌలిక వసతుల విస్తరణ కూడా అవసరమని సూచించారు. సుప్రీంకోర్టు కొత్త భవనం నిర్మాణం ఈ ఏడాది చివరికల్లా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది జడ్జీలు పనిచేసేలా సదుపాయాలు కూడా ఏర్పాటు చేయవచ్చని అభిప్రాయపడ్డారు.

## భారత సెమీకండక్టర్స్‌కు నెదర్లాండ్స్ దన్ను

**టాటా-డచ్ సంస్థల భాగస్వామ్యంతో గుజరాత్‌లో భారీ కంపెనీ**

**డచ్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు.. 17 ఒప్పందాలు**

**నెదర్లాండ్స్ పర్యటన ముగించుకొని స్వీడన్ చేరుకున్న భారత ప్రధాని**



**ది హేగ్, మే 17: మీడియా టుడే**
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బూమ్‌తో ప్రపంచమంతా సెమీకండక్టర్లు, చిప్‌లకు కొరత ఏర్పడిన నేపథ్యంలో భారత్‌లో సెమీకండక్టర్ల పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందించేందుకు నెదర్లాండ్స్ ముందుకొచ్చింది. భారత పారిశ్రామిక దిగ్గజం టాటా గ్రూప్, నెదర్లాండ్స్ కంపెనీ ఏఎస్ఎంఎల్ సంయుక్తంగా గుజరాత్‌లోని ధోలేరాలో భారీ సెమీకండక్టర్ కంపెనీని నెలకొల్పేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. నాలుగు దేశాల పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శనివారం సాయంత్రం (స్థానిక కాలమానం) నెదర్లాండ్స్‌లో ఆ దేశ ప్రధాని ప్రధాని రాబ్ జెట్టెన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇద్దరు ప్రధానుల సమక్షంలో ఈ రెండు కంపెనీల మధ్య ఒప్పందం కుదిరింది. మొత్తంగా రెండు దేశాల మధ్య వివిధ రంగాల్లో 17 ఒప్పందాలు కుదిరాయి. రక్షణ, క్రిటికల్ మినరల్స్, శాస్త్రసాంకేతిక రంగం, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి నిర్వహణ, వాతావరణ మార్పులు, ఇంధనం, సముద్ర రవాణా, ప్రజా సంబంధాలు తదితర రంగాల్లో పరస్పరం సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. చర్చల అనంతరం ఇద్దరు ప్రధానులు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ సంక్షేమం దృష్ట్యా హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరిచి వాణిజ్య నౌకల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని, ఉక్రెయిన్, రష్యాలు వెంటనే యుద్ధాన్ని ఆపేసి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా-ఇరాన్ యుద్ధ వల్ల పశ్చిమాసియాలో ఏర్పడిన కల్లోల పరిస్థితులపై ఆందోళన వ్యక్తంచేశారు. ఐక్యరాజ్యసమితిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కోసం నెదర్లాండ్స్ మద్దతు ప్రకటించింది. 'నెదర్లాండ్స్‌లో నా పర్యటన రెండు దేశాల సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని తెరిచింది. సాధారణ సంబంధాలను అనేక రంగాల్లో వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లింది' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. తన పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్‌లోని ప్రధాన కంపెనీల సీఈవోలతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో దాదాపు 300మంది సీఈవోలు పాల్గొన్నారని భారత విదేశాంగ శాఖ తెలిపింది. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని వారిని మోదీ ఆహ్వానించారు. నెదర్లాండ్స్ పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ ఆదివారం స్వీడన్ చేరుకున్నారు. కాగా, డచ్ ప్రధాన రాబ్ జెట్టెన్‌తో కలిసి ప్రఖ్యాత జలాశయం అఫ్‌స్లుట్‌డెక్ డ్యామ్‌ను మోదీ సందర్శించారు. నీటి నిర్వహణలో ఈ డ్యామ్ ప్రపంచంలోనే ఒక అద్భుతంగా పేరుగాంచింది. ఇది 32 కిలోమీటర్ల పొడవైన డ్యామ్ కమ్ కాజ్‌వే. దీనిని 1932లో నిర్మించారు. ఈ డ్యామ్ ఉత్తర సముద్రాన్ని(వాడెన్ సీ), ఇస్సెల్‌మీర్ మంచినీటి సరస్సును వేరు చేస్తుంది. 90 ఏళ్లుగా వరదల నుంచి నెదర్లాండ్స్‌లోని చాలా భూభాగాన్ని ఈ డ్యామ్ కాపాడుతోంది. సముద్రం మధ్యలో ఈ కాజ్‌వేను 300 ఫీట్ల వెడల్పుతో నిర్మించారు.

**మోదీకి స్వీడన్ అత్యున్నత పురస్కారం**
నెదర్లాండ్స్ నుంచి స్వీడన్ చేరుకున్న ప్రధాని మోదీకి ఘన స్వాగతం లభించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం స్వీడన్ గగనతలంలోకి ప్రవేశించగానే ఆ దేశానికి చెందిన గ్రిపెన్ యుద్ధ విమానాలు గౌరవ సూచకంగా మోదీ విమానానికి ఎస్కార్ట్‌గా వచ్చాయి. వాటి రక్షణలో మోదీ స్వీడన్‌లోని రెండో అతిపెద్ద నగరం గోతెన్‌బర్గ్‌లో ల్యాండ్ అయ్యారు. ఆయనకు స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టెన్‌సన్ స్వయగా స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు నేతలు ద్వైపాక్షి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మోదీకి క్రిస్టెన్?స.. స్వీడన్ అత్యున్నత పురస్కారమైన 'రాయల్ ఆర్డర్ ఆఫ్ పోలార్ స్టార్'ను ప్రకటించారు. మోదీకి ఇప్పటివరకు లభించిన అంతర్జాతీయ పౌర పురస్కారాల్లో ఇది 31వది. ఆదివారం సాయంత్రం మోదీకి స్వీడన్ ప్రధాని విందు ఇచ్చారు.

## ఎన్ఐడీ నవకల్పన కేంద్రాన్ని ప్రారంభించిన అమిత్ షా

గాంధీనగర్‌లో ఘనంగా ప్రారంభోత్సవం

యువతను ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దే లక్ష్యం

'డిజైన్డ్ ఇన్ ఇండియా'కు ప్రపంచ స్థాయి గుర్తింపు లక్ష్యం




**గాంధీనగర్, మే 17: మీడియా టుడే**
దేశంలో నవకల్పన, రూపకల్పన, పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతమిచ్చే దిశగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఎన్ఐడీ ఇంక్యుబేషన్ అండ్ ఇన్నోవేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవి పాల్గొన్నారు. ఈ కేంద్రం దేశ యువతలో సృజనాత్మకత, నూతన ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించనుంది. కార్యక్రమంలో మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రయాణంలో డిజైన్, నవకల్పన, పారిశ్రామిక ఆలోచనలు కీలక పాత్ర పోషించబోతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో కొత్త ఆలోచనలు, సృజనాత్మకత ప్రధాన బలంగా మారనున్నాయని అభిప్రాయపడ్డారు. ఎన్ఐడీ వంటి సంస్థలు యువతను కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, ఉద్యోగాలు సృష్టించే స్థాయికి తీసుకెళ్లే దిశగా పనిచేస్తాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలను పెంచడంలో ఇలాంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడించారు. భారతదేశంలోని సృజనాత్మక ప్రతిభకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో ఈ కేంద్రం ఉపయోగ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'డిజైన్డ్ ఇన్ ఇండియా' భావనకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. దేశంలో యువతకు నవకల్పన, పరిశోధన, స్వయం ఉపాధి అవకాశాల దిశగా మార్గదర్శకంగా నిలిచే కేంద్రంగా ఇది అభివృద్ధి చెందుతుందని కార్యక్రమంలో పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో ఇది మరో కీలక అడుగుగా భావిస్తున్నారు.

## సాధారణ ఖైదీలతోనే భగీరథ్

**విచారణ ఖైదీలు ఉండే బ్యారక్ కేటాయింపు**



**హైదరాబాద్, మే 17:మీడియా టుడే**
పోక్సో కేసులో జ్యుడీషియల్ కస్టడీకి వచ్చిన బండి సాయి భగీరథ్‌ను చర్లపల్లి సెంట్రల్ జైలు అధికారులు సాధారణ ఖైదీలతోనే ఉంచారు. ఎలాంటి ప్రత్యేక సదుపాయాలూ కల్పించకుండా.. విచారణ ఖైదీలు ఉండే బ్యారక్‌నే ఆయనకు కేటాయించారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్‌కు కోర్టు రెండు వారాలు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ఈ మేరకు పోలీసులు శనివారం అర్ధరాత్రి తర్వాత రెండు గంటల సమయంలో భగీరథ్‌ను చర్లపల్లి జైలుకు తీసుకువెళ్లారు. జైలు అధికారులు దాదాపు గంటపాటు ఆయనకు సాధారణ వైద్య పరీక్షలు, ఇతర ఫార్మాలిటీలు పూర్తి చేశారు. తర్వాత నేరుగా విచారణ ఖైదీలు ఉండే బ్యారక్‌కు తరలించారు. భగీరథ్‌కు ఎలాంటి 'ప్రత్యేక' సదుపాయాలు కల్పించలేదని చర్లపల్లి జైలు అధికారులు తెలిపారు. అయితే భగీరథ్‌ను ఉంచిన బ్యారక్‌లోని విచారణ ఖైదీలు కాకుండా ఇతర ఖైదీలెవరూ అటువైపు వెళ్లకుండా ఏర్పాటు చేశారని, జైళ్లశాఖ ఉన్నతాధికారులు ఈ మేరకు సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారని సమాచారం. ఇక జైలులో ఖైదీలకు రోజువారీగా ఇచ్చే అల్పాహారం తీసుకోలేదని, సమాచారం.

## 20 మందితో సతీశన్ క్యాబినెట్

**కేరళ సీఎంగా నేడు సతీశన్ ప్రమాణ స్వీకారం**



**తిరువనంతపురం, మే 17: మీడియా టుడే**
కేరళ సీఎంగా సోమవారం ప్రమాణం చేయనున్న వీడీ సతీశన్ తన మంత్రివర్గ సభ్యుల పేర్లను వెల్లడించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు జరిపిన తర్వాత మంత్రివర్గంలోకి తీసుకునే వారి జాబితాను ఖరారు చేసినట్లు చెప్పారు. మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు కానుండగా అందులో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టనున్న వారే కావడం గమనార్హం. మంత్రుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు ఎస్సీలు ఉండనున్నారు. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని మంత్రులను ఎంపిక చేసినట్లు సతీశన్ వెల్లడించారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు రమేశ్ చెన్నితాల, మురళీధరన్, కేపీసీసీ చీఫ్ సన్నీ జోసెఫ్‌లను మంత్రివర్గం లోకి తీసుకున్నట్లు చెప్పారు. సీనియర్ ఎమ్మెల్యే తిరువంచూర్ రాధాకృష్ణన్‌ను స్పీకర్‌గా, షనిమోల్ ఉస్మాన్‌ను డిప్యూటీ స్పీకర్‌గా నియమించాలని యూడీఎఫ్ నిర్ణయించిందని వివరించారు.

## హైదరాబాద్ అభివృద్ధికి కేసీఆర్ పాలనే మార్గం: కేటీఆర్

- ఎల్బీనగర్‌లో 'మన బూత్ - మన బాధ్యత' కార్యక్రమం
- నగర పరిస్థితులపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు
- కార్పొరేషన్ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం



**హైదరాబాద్, మే 17 మీడియా టుడే**
ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డి. సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'మన బూత్ – మన బాధ్యత' కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. బూత్ స్థాయి కార్యకర్తలు, పార్టీ నాయకులతో సమావేశమైన ఆయన భవిష్యత్ రాజకీయ వ్యూహాలు, హైదరాబాద్ నగర అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, హైదరాబాద్ నగరం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం రావాల్సిందేనని వ్యాఖ్యానించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగిందని, ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయని అన్నారు. గత రెండున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని సంక్షోభ పరిస్థితుల్లోకి నెట్టిందని విమర్శించారు. నగర అభివృద్ధి కార్యక్రమాలు మందగించాయని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం వెనుకబడిందని ఆరోపించారు. ఆరోగ్య రంగానికి సంబంధించిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంలో జాప్యం జరుగుతోందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై త్వరలోనే భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే కృషి చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని, ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కార్యకర్తలే కీలకమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని, నగర సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య




**కోదాడ, మే 17 (మీడియా టుడే)–:**
కోదాడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో "బడిబాట" (ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు కలిసి పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో లభించే నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజన పథకం మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన వంటి వసతులను వివరించారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, బడి వయసు పిల్లలు ఎవరూ బయట ఉండకుండా చూడాలని కోరారు.

**టాపర్లకు అభినందనల జల్లు:**
ఇదే వేదికపై, ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటిన విద్యార్థినులు కట్టికోల పూజశ్రీ మరియు మాలవతు పవిత్రలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థినులు ఘనంగా అభినందించారు. వారి ప్రతిభ మిగిలిన విద్యార్థినులకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి కూడా కార్పొరేట్ సంస్థలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని ఈ విద్యార్థినులు నిరూపించారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కోదాడ.

# ప్రాణాపాయంగా ఉంది.!బెనిఫిట్స్ డబ్బులు ఇచ్చి ఆదుకోండి

## విలేకరుల సమావేశంలో రిటైర్డ్ హెచ్‌ఎం చెరుకుపల్లి వెంకయ్య ఆవేదన

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**
ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ సంవత్సరం క్రితం పదవి విరమణ పొందిన తనకు ప్రాణాశీతక మైన క్యాన్సర్ తో పాటు ఇతర అనేక వ్యాధులు వ్యాపించాయని, చేతిలో చిల్లి గవ్వ లేక, ప్రభుత్వం నుంచి రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ డబ్బులు రాక చికిత్స చేయించుకునే పరిస్థితి లేకుండా పోయిందని రిటైర్డ్ హెచ్‌ఎం చెరుకుపల్లి వెంకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జడ్పీ జిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ సంవత్సర క్రితం రిటైర్మెంట్ అయ్యానని, రిటైర్మెంట్ అనంతరం ప్రభుత్వం నుంచి రావాల్సిన అనేక రకాల బెనిఫిట్స్ డబ్బులు దాదాపు 60 లక్షలు రావాల్సి ఉందని, నేటికీ కూడా డబ్బులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగోలేదని, గుండెకు రక్తప్రసరణ సక్రమంగా లేక రెండు స్టంట్ లు వేశారని, ఇవి కాక ఫ్యాంక్రియా , క్యాన్సర్ తోపాటు అనేక వ్యాధులు వ్యాపించినట్లు డాక్టర్లు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. తన వద్ద ఉన్న డబ్బుతో చికిత్స కు ఖర్చు చేయడం జరిగిందని, ప్రస్తుతం క్యాన్సర్ కు, ఇతర వ్యాధులకు చికిత్స చేయాలంటే వైద్యులు దాదాపు 10 లక్షల వరకు



ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపినట్లు వెల్లడించారు. హైదరాబాద్ లోని అనేక ఆసుపత్రులలోను ఖమ్మంలోని పలు ఆసుపత్రులలో చికిత్స కోసం వైద్యులను సంప్రదించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నానని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, డీఈవో ఇతర ఉన్నతాధికారులు స్పందించి తనకు రావాల్సిన బెనిఫిట్స్ డబ్బులను సకాలంలో ఇప్పించి చికిత్సకు కావాల్సిన డబ్బులను అందించి తనకు ప్రాణ బిక్ష పెట్టాలని వేడుకున్నారు. ఈ విలేకర్ల సమావేశంలో ఎం ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు మాడుపల్లి బాబు, అల్లంకి జయపాల్, ఎం ఈ ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు తెల్లపూట జమాలయ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేళ్లచెరువు బాబు, ప్రధాన కార్యదర్శి కోటపింజర రాము, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెరుకుపల్లి మురళి, కోశాధికారి దూరి జయరాజు, ప్రచార కార్యదర్శి తెల్లూరి యాదగిరి, టి జి పి ఓ ఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మన్నె గురుమూర్తి, ఎం ఈ ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కోట ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పశు ఔషధ బ్యాంక్ నకు దాతల విరాళం అభినందనీయం

## - డా పి పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్

**కోదాడ, మే 17 (మీడియా టుడే)–:**
కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్య శాలలో పశుపోషకుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ నకు పశు ఔషధాలను విరాళంగా ఇచ్చిన జంతు ప్రేమికులైన దాతల సహకారం అభినందనీయం అని ప్రశంసించిన స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా పెంటయ్య అన్నారు. నడిగూడెం మండలం పశువైద్యాధికారులు డా మాడుపల్లి రవికుమార్, డా అఖిల దంపతులు పదివేల రూపాయలు, నీటిపారుదల శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ చలమల్ల వెంకటలక్ష్మారెడ్డి విరాళం ఐదువేల రూపాయలు, ఉపాధ్యాయుని కుడుముల నిర్మల ఉపేంద్రయ్య విరాళం ఒక వేయి రూపాయలు మొత్తం పదహారు వేల రూపాయల తో వివిధ అంతర్జాల మాధ్యమాల ద్వారా డిస్కౌంట్ పద్ధతిలో సుమారు డెబ్బై వేల రూపాయల విలువైన శస్త్ర చికిత్సల మత్తు సూదులు–50, కుట్లకు వాడే పిన్నుల మిషన్ లు, కుట్ల దారాలు, ఇతర పనిముట్లు అత్యవసర పశు ఔషధాలు, పరికరాలు పశు ఔషధ బ్యాంక్ నకు సేకరించడం జరిగిందని అసిస్టెంట్ డైరెక్టర్ అన్నారు. పట్టణం నుండే కాక జిల్లా నలుమూలల నుండి, పక్క జిల్లాలు మరియు పక్క రాష్ట్రం నుండి వస్తున్న సంక్లిష్ట సమస్యల జంతువులకు ఎంతగానో ఈ ఔషధాలు ఉపయోగకరమని , అవి అందించిన దాతల దాతృత్వం వేలకట్టలేనిదని కొనియాడారు.



ఈ కార్యక్రమములో చిలుకూరు మండల పశువైద్యాధికారి డా కే వీరారెడ్డి, సిబ్బంది పోటు వెంకటేశ్వరరావు, రాజు, చంద్రకళ పాల్గొన్నారు

# సింఫనీ పార్క్ హోమ్స్ స్థలాలను పరిరక్షిస్తాం

## పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

### కాలనీవాసులతో సమావేశం.. అధైర్యపడవద్దని భరోసా

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 17 :**
పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సింపని పార్క్ హోమ్స్ లో గల కాలనీ స్థలాలను ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు భరోసా అందించారు. గజం స్థలం సైతం కబ్జా కానివ్వమని తెలిపారు. కాలనీ ఏర్పాటు చేసిన సమయంలో కాలనీ అవసరాల కోసం ఆరు వేల గజాల స్థలాన్ని సంబంధిత బిల్డర్ కేటాయించడం జరిగిందని.. తదనంతరం బిల్డర్ స్వార్థంతో కొందరు వ్యక్తులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని.. ఈ అంశంపై హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ..ఇటీవల కొందరు ఆ భూమి తమకు రిజిస్ట్రేషన్ చేశారంటూ కబ్జా చేసేందుకు ప్రయత్నించడం జరుగుతోందంటూ కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై చర్చించేందుకు ఆదివారం ఉదయం సింఫనీ పార్క్ హోమ్స్ కమ్యూనిటీ లో నివసిస్తున్న గృహ యజమానులతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు అనుగుణంగా కాలనీ అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని బిల్డర్ కక్కుర్తి తో ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయడం చట్టపరంగా నేరమని తెలిపారు. చట్టం ప్రకారం ఈ స్థలం కాలనీకి చెందుతుందని తెలిపారు. ఈ అంశంలో ఎవరైనా తమ స్థలం అంటూ బలప్రయోగానికి దిగితే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాలనీ వాసులు ధైర్యంగా ఉండాలని.. ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు.. ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించడంతోపాటు రామాలయం,



శివాలయం, అమ్మవారి దేవాలయాలను సైతం సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. 2016లో కాలనీ ఏర్పాటైన నుండి నేటి వరకు అన్ని అంశాల్లో అండగా ఉంటూ తమ కాలనీకి కుటుంబ పెద్దగా వ్యవహరిస్తున్న పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని దిశా కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాసాల సుధాకర్ అన్నారు. కాలనీ అభివృద్ధిలో ఎమ్మెల్యే పాత్ర మరువలేనిదని అన్నారు. తాము ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటామని తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల కోసం కేటాయించిన స్థలం అంశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారానికి కాలనీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మురుగునీటి కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం

## త్వరలో 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన -పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 17 :**
బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్, లక్ష్మి సాయి మెడోస్ కాలనీల మీదుగా వెళ్తున్న ప్రధాన మురుగు నీటి కాలువలో గల బండతో మురుగునీరు ఒకే చోట నిల్వ ఉండడం మూలంగా వెలువడుతున్న దుర్వాసన సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఆదివారం ఉదయం అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తో కలిసి కాలువను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వారం రోజుల్లో బండను పూర్తిగా తొలగించి కాలువను శుభ్రపరచాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ ఎఇ గులాం ను ఆదేశించారు. కాలువ



దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడుతున్నామని తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కాలనీలలో సీసీ రోడ్లు, యుజిడిల నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని.. ఈ నెల 23వ తేదీన శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి.. పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 17 :**
రోటరీ క్లబ్ అఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఆదివారం మహతి ఆశ్రమం బాల్కొండ యందు డాక్టర్ నరేష్ కుమార్, హాస్పిటల్లో వారి చేతులమీదుగా పిల్లలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. డాక్టర్ నరేష్ కుమార్ పిల్లలకు కంటి పరీక్షలు చేసి సంబంధిత మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం పట్వారీ బాల సరస్వతి పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు వితరణ చేశారు. ప్రాజెక్టు చైర్మన్ గా తులసి పట్వారి వ్యవరించారు. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ అఫ్ ఆర్మూర్ సెక్రటరీ ఖాందేశ్ సత్యం, మాజీ అధ్యక్షులు గోపి పట్వారి, మహతి ఆశ్రమ నిర్వాహకులు నిర్మల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి విద్యా మందిరంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 17 :**
ఆర్మూర్ పట్టణంలోని గోల్ బంగ్లా శివాజీ చౌక్ వద్ద గల శ్రీ సరస్వతి విద్యా మందిరం ఆవరణలో ఆదివారం మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, పేరుకుపోయిన చెత్త చెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచారు. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా 54 వారాలుగా ఈ స్వచ్ఛ కార్యక్రమం నిర్విరామంగా కొనాగిస్తున్నామన్నారు. దీనికి స్థానిక ప్రజలు, మా స్వచ్ఛంద సంస్థ సభ్యులు సహకరిస్తున్నారన్నారు. ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఈ పాఠశాలలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించే అవకాశం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సంస్థ ప్రతినిధులు, పాఠశాల మేనేజ్మెంట్ రజనీకాంత్, భాను, అభిమన్యు, విద్యాపీఠం జిల్లా కార్యదర్శి రవినాథ్, పాఠశాల ముఖ్య సలహాదారులు కర్తన్ శ్రీనివాస్, ప్రభంధకారిని కమిటీ అధ్యక్షులు వంశీకృష్ణ, కార్యదర్శి ప్రసన్న గౌడ్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, గుర్రం రాకేష్, ఉత్తూరు రాజయ్య, శ్యాం సుందర్, మధుసుధన్, రాహుల్ రాజ్, యాదగిరి, నుహిజ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు కోటి రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర ప్రదేశ్ రాష్టశీ లోని వెస్ట్ గోదావరి జిల్లాలోని మొగల్తూరు లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగిని కి యూట్యూబ్ ప్రకటన ల ద్వారా వాట్సాప్ గ్రూప్ ల లో పరిచయం అయి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 13 లక్షలు రూపాయలు ఖాతాలో ఇన్వెస్ట్మెంట్ చెయిన్చి మోసపోయిన కేసులో గాను మరియు వివిధ కేసులలో నిందితుడు గా ఉన్న అక్కౌంట్ హోల్డర్ అయిన కడలి చంద్ర శేఖర్ , వయస్సు 23 సం: లు ను వెస్ట్ గోదావరి జిల్లాలోని మొగల్తూరు లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సి ఎచ్ .ఆర్ .వి . ఫణిందర్ ని మరియు అట్టి టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భూక్యా రవి కుమార్ , ఎస్సై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్ లను,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రావు ,కానిస్టేబుల్ భాను మూర్తి మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బం దిని ఖమ్మం సి .పి . సునీల్ దత్, ఐపీస్అభినందించారు.

# ఆర్మూర్ ప్రజా మరుగుదొడ్లకు తాళాలు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 17 :**




ఆర్మూర్ పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రజా అవసరాల కోసం నిర్మించిన ప్రజా మరుగుదొడ్లకు గత కొన్ని నెలలుగా తాళాలు వేసి ఉండడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్మూర్ పరిసర ప్రాంతంలో ప్రజలు తమ అవసరాల నిమిత్తం ఆర్మూర్ వస్తుంటారు. ముఖ్యంగా మహిళలతో పాటు పురుషులు, మరుగుదొడ్లకై తీవ్ర ఇబ్బందులను ఎదురుకోవలసి వస్తోంది. అక్కడక్కడ వేరు వేరు ప్రాంతాలలో మహిళల సౌలభ్యం కోసం ఈ మరుగు దొడ్లను నిర్మించడం జరిగింది. ఎంఆర్ఓ కార్యాలయం, తథితర ప్రాంతాలలో నిర్మించిన మరుగు దొడ్లకు తాళాలు వేసి ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని తెలిపారు. షాపింగ్, ఇతర పనుల నిమిత్తం ఆర్మూర్ కు వచ్చే చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఆర్మూర్‌కు వచ్చే ప్రజలు, ముఖ్యంగా మహిళలు, అత్యవసర సమయాల్లో మరుగు దొడ్లు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నిర్మించిన ఈ ప్రజా మరుగుదొడ్లను నిర్వహణ బాధ్యత కోసం కాంట్రాక్టర్లకు అప్ప గించినప్పటికి వాటిని సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ మరు గుదొడ్లను సరిగ్గా శుభ్రం చేయడం లేదు. అంతేకాకుండా అక్కడ నీటి సరఫరా కూడా లేకపోవడం కాంట్రాక్టర్లు ప్రభుత్వం నుండి ప్రతి నెలా నిర్వాహణ నిధులు పొందుతున్నప్పటికీ, ఈ ప్రజా మరుగుదొడ్ల బాగోగులను పట్టించుకునేవారు లేరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## సముద్రాల సూర్యనారాయణ మృతి పట్ల తిలక్ సంతాపం



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం కార్పొరేషన్ డిసిసి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సముద్రాల శ్రీనివాసరావు తండ్రి సముద్రాల సూర్యనారాయణ స్వర్గస్తులయ్యారనే వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది . సూర్య నారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను . సూర్యనారాయణ పవిత్ర ఆత్మకు సంపూర్ణ శాంతి చేకూరాలి . సముద్రాల కుటుంబానికి , శ్రీనివాసరావుకి పార్టీ అండగాఉంటుందని ఖమ్మం అసెంబ్లీ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, త్రీ టౌన్ ఏరియా కోర్డినేటర్ యర్రం బాల గంగాధర్ తిలక్ అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కలిమెల భద్రయ్య , కార్యదర్శులు పత్తికొండ శ్రీనివాసులు , కొనేటి నారాయణ , సంపటం నరసింహారావు , నాయకులు గజ్జల వెంకన్న , శెట్టి రంగారావు , దనాల రమణ , కలిమల శ్రీను , సైదన్ రావు తదితరులు పాల్గొన్నారు .

## చిల్లపల్లి దొంగతనం కేసు పురోగతిపై సమీక్ష

మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 17



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్లపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన దొంగతనం ఘటనకు సంబంధించిన కేసు పురోగతిపై జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేసు దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో ఎస్పీ సమీక్ష నిర్వహించి, ఇప్పటివరకు సేకరించిన ఆధారాలు, అనుమానితుల వివరాలు, సాంకేతిక విశ్లేషణపై చర్చించారు. నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్టు చేయాలని అధికారులను ఆదేశించారు.సీసీటీవీ ఫుటేజ్, సెల్‌ఫోన్ డేటా, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, జిల్లాలోని చెక్‌పోస్టులు మరియు అవుట్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు.ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేలా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, గ్రామాల్లో రాత్రి పహారా మరింత బలోపేతం చేయాలని ఎస్పీ ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, జాన్ రెడ్డి, జార్జ్, రేణుక రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, ఎస్ఐలు బాలరాజ్, శివానందం, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సముద్రాల సూర్యనారాయణ మృతి పట్ల తిలక్ సంతాపం

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



ఖమ్మం కార్పొరేషన్ డిసిసి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సముద్రాల శ్రీనివాసరావు తండ్రి సముద్రాల సూర్యనారాయణ స్వర్గస్తులయ్యారనే వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది . సూర్య నారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను .? సూర్యనారాయణ పవిత్ర ఆత్మకు సంపూర్ణ శాంతి చేకూరాలి . సముద్రాల కుటుంబానికి , శ్రీనివాసరావుకి పార్టీ అండగాఉంటుందని ఖమ్మం అసెంబ్లీ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, త్రీ టౌన్ ఏరియా కోర్డినేటర్ యర్రం బాల గంగాధర్ తిలక్ అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కలిమెల భద్రయ్య , కార్యదర్శులు పత్తికొండ శ్రీనివాసులు , కొనేటి నారాయణ , సంపటం నరసింహారావు , నాయకులు గజ్జల వెంకన్న , శెట్టి రంగారావు , దనాల రమణ , కలిమల శ్రీను , సైదన్ రావు తదితరులు పాల్గొన్నారు .

## ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా మీడియా టుడే మే 17



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహణలో భాగంగా ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు శ్రీ సన్నాహక, శిక్షణ, ముద్రణ కార్యక్రమాలు, జూన్ 25వ తేదీ నుండి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారుల ఇంటింటి సందర్శన, జూలై 24వ తేదీన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, 31వ తేదీన ముసాయిదా జాబితా ప్రచురణ నిర్వహించడం జరుగుతుందని. జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, సెప్టెంబర్ 28వ తేదీ వరకు ఫిర్యాదులు, అభ్యంతరాల పరిష్కారం ప్రక్రియ తరువాత అక్టోబర్ 1వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజల సౌకర్యం కంట్రోల్ రూమ్ 9553866388 నెంబర్‌ఏర్పాటు చేయడం జరిగిందని, పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, సందేహాలు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం. లో సంప్రదించవచ్చని తెలిపారు.

## జెసిబి సహాయంతో మునిగడపలో వాగు ప్రవాహం సుగమం

జగదేవ్ పూర్, మే17 (మీడియా టుడే)



జగదేవ్‌పూర్ మండలం మునిగడప గ్రామ మధ్యలో నుండి ప్రవహించే వాగులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో శరవేగంగా తొలగించారు.గత కొంతకాలంగా వాగులో చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడంతో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారడమే కాకుండా, దోమలు వ్యాపించి అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు దీని పై స్పందించిన గ్రామ పాలక వర్గం ప్రత్యేక చర్యలు చేపట్టింది. సర్పంచ్ బాలయ్య, ఉప సర్పంచ్ కిషన్ యాదవ్ మరియు పాలక వర్గ సభ్యులు స్వయంగా పర్యవేక్షించి, జెసిబి సహాయంతో వాగులోని చెత్తను పూర్తిగా తొలగించి ప్రవాహాన్ని సుగమం చేశారు. గ్రామ మధ్యలో ఉన్న వాగును శుభ్రం చేసి, మురికికూపంగా మారకుండా చర్యలు తీసుకోవడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పంట అవశేషాలను కాల్చవద్దు

### - భూమి ఆరోగ్యాన్ని కాపాడండి

### వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, ఐ.ఏ.ఎస్




మెదక్ జిల్లా మీడియా టుడే

పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల భూసారం దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి తీవ్ర ముప్పు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా అదనపు ఆదాయం పొందాలని రైతులకు సూచనలు వ్యవసాయ భూముల్లో పంట కోత అనంతరం మిగిలే పంట అవశేషాలను కాల్చివేయడం వల్ల భూసారం, పర్యావరణం మరియు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి తెలిపారు. తాత్కాలిక సౌలభ్యం కోసం పంట వ్యర్థాలను తగులబెట్టడం రైతులకు దీర్ఘకాలంలో ఆర్థిక నష్టాలను కలిగిస్తుందని ఆయన హెచ్చరించారు.గౌరవ వ్యవసాయ శాఖ మంత్రివర్యుల ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) మరియు వ్యవసాయ అధికారులు (ఏఓలు) పంట అవశేషాల దహనం వల్ల కలిగే నష్టాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సంచాలకులు ఆదేశించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడంతో పాటు రైతులకు పలు ముఖ్య సూచనలు చేశారు.పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల1.భూసారంపై ప్రభావంపంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, భాస్వరం, పొటాష్తో పాటు సూక్ష్మ పోషకాలు నశించి భూమి నిస్సారంగా మారుతుంది. భూమికి మేలు చేసే వానపాములు, మిత్ర పురుగులు నశించడం వల్ల నేల జీవసత్తువ కోల్పోయి, పంట దిగుబడులు క్రమంగా తగ్గిపోతాయని వివరించారు.2.ఆరోగ్య మరియు పర్యావరణ ముప్పుపంట వ్యర్థాల దహనం వల్ల విడుదలయ్యే కార్బన్ మోనాక్సైడ్, మీథేన్ వంటి వాయువులు గాలి కాలుష్యాన్ని పెంచి ఆస్తమా, శ్వాసకోశ సమస్యలకు దారితీస్తాయి. ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలు మరియు వృద్ధుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. అలాగే రోడ్లపై పొగమంచు ఏర్పడి దృశ్యమానత తగ్గడంతో ప్రమాదాలు సంభవించే అవకాశముందని హెచ్చరించారు.రైతులకు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలులి యాంత్రికరణ: రోటావేటర్, ష్రెడర్ వంటి యంత్రల ద్వారా పంట అవశేషాలను భూమిలోనే కలియదున్నాలి. ్త్వరిత కుళ్ళింపు: పంట వ్యర్థాలపై యూరియా, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా డీకంపోజర్ను వినియోగిం చడం ద్వారా వాటిని త్వరగా సేంద్రియ ఎరువుగా మార్చవచ్చు. దీనివల్ల రసాయన ఎరువుల ఖర్చు తగ్గుతుంది. ్ఱఅదనపు ఆదాయం: పంట వ్యర్థాలను కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ తయారీకి, పశుగ్రాసంగా లేదా మల్చింగ్ కోసం వినియోగించి అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రతి మంగళవారం నిర్వహించే “రైతు నేస్తం” కార్యక్రమాల్లో పంట అవశేషాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. అలాగే, పొలాల్లో పంట వ్యర్థాలను కాల్చకుండా రోటావేటర్తో కలియదున్నడం, వేస్ట్ డీకంపోజర్ వినియోగం వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించాలని రైతులను కోరారు.పర్యావరణ పరిరక్షణ చట్టం–-1986 మరియు తెలంగాణ ప్రభుత్వం +.ూ.వీం.చీశీ.27, తేదీ 10-07-2017 ప్రకారం అవశేషాలను బహిరంగంగా కాల్చకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణాన్ని మరియు భూసారాన్ని కాపాడే ఉద్దేశంతో ఇటువంటి ఘటనలపై రూ.5,000 వరకు పర్యావరణ పరిహారం విధించే నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు.రైతులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సుస్థిర వ్యవసాయం దిశగా ముందుకు సాగాలని డా. బి. గోపి ఆకాంక్షించారు.“పంట వ్యర్థాలు - భూమికి బలం” అనే నినాదంతో రైతులు ముందుకు సాగాలని ఆయన సూచించారు.డా. బి. గోపి, ఐ.ఏ.ఎస్‌సంచాలకులు, వ్యవసాయ శాఖతెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్

# యువత మత్తు బారిన పడొద్దు

**తల్లిదండ్రుల కల నెరవేర్చడం మన బాధ్యత.**

**కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డి**

**వ్యాయామంతోనే ఆరోగ్యకరమైన జీవితం: డాక్టర్ జాస్తి సుబ్బారావు**




కోదాడ, మే 17 (మీడియా టుడే)–:

యువత బెట్టింగ్ వంటి వ్యసనాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోని తల్లిదండ్రులకు భారంగా మారొద్దని కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చడం యువత బాధ్యత డ్రగ్స్, బెట్టింగ్ ఫ్రీ కోదాడ అనే నినాదంతో యువత డ్రగ్స్ బెట్టింగ్ వంటి వ్యసనాల బారిన పడకుండా అవగాహన కల్పించే లక్ష్యంతో కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కోదాడలో 5కే రన్ అండ్ వాక్ నిర్వహించారు. కోదాడలోని బాయ్స్ హై స్కూల్ కేంద్రంగా నిర్వహించిన ర్యాలీలో మొత్తం 650 పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి పాల్గొని రన్ లో పాల్గొన్న అందరికీ ఉచితంగా టీ షర్ట్స్, మెడల్స్, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కత్రం చారిటబుల్ ఫౌండేషన్ అనేది కేవలం ఒక స్వచ్ఛంద సంస్థ మాత్రమే కాదని అది తాను చేపట్టిన సామాజిక బాధ్యత అని తెలిపారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన తాను నిజాయితీ నిబద్ధతతో కష్టపడి ఉన్నతంగా ఎదిగిన తరువాత తాను పుట్టిన కోదాడ ప్రాంతానికి సేవ చేయాలనే లక్ష్యంతోనే కత్రం చారిటబుల్ ఫౌండేషన్ స్థాపించినట్లు తెలిపారు.యువతను ఆదర్శవంతమైన పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. ముఖ్యంగా తమ కత్రం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య సేవా కార్యక్రమాలతో పాటు యువతను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా వైద్యులు సామాజికవేత్త డాక్టర్ జాస్తి సుబ్బారావు మాట్లాడుతూ వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. కుటుంబాలను నాశనం చేసే డ్రగ్స్ జోలికి యువత వెళ్లవద్దని సూచించారు. నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రవాణా చేసినా, స్వీకరించైనా నాన్ బెయిల్ కేసులు నమోదవుతాయన్నారు. యువత మత్తు బారిన పడకుండా ఉండాలంటే క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలపై మక్కువ పెంచుకోవాలన్నారు. కోదాడ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ సామాన్య ప్రజల కోసం కత్రం చారిటబుల్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ముఖ్యంగా కత్రం శ్రీకాంత్ రెడ్డి మధ్యతరగతి కుటుంబంలో పుట్టినా కష్టపడి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. రన్ తరువాత హైదరాబాదు నుంచి వచ్చిన ఫిట్నెస్ ట్రైనర్ బృందం వారితో డాన్స్ సక్సెస్ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, కబడ్డీ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి నామ నాగేశ్వరరావు, డ్రస్ వ్యతిరేక ప్రచారకర్త ప్రభుత్వ వైద్యులు ప్రభాకర్, కోదాడ క్లబ్ అధ్యక్షుడు కత్రం సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సార్, యునాని హాస్పిటల్ కు వైద్యులను పంపించారు

### - జిల్లాస్థాయి అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనం




మహబూబ్‌నగర్. మే16(మీడియా టుడే):–

మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ యునాని వైద్యశాల మెడికల్ ఆఫీసర్ పోస్ట్ ఉన్న హైదరాబాద్ డిప్టేషన్ పై వెళ్లారు. గత రెండు సంవత్సరాల నుంచి పోస్టు ఖాళీగానే ఉంది. ఆయుష్మాన్ వైద్యంపై ప్రజలకు మక్కువ ఉన్న వైద్యం అందని పరిస్థితి నెలకొంది. అనునిత్యం రద్దీగా ఉండే యునానీ వైద్యశాల ఆరోగ్య కేంద్రంలో మెడిసిన్ ఇవ్వవలసిన అధికారులు అందుబాటులో ఉండరు. మెడిసిన్ కూడా కొరత పడింది. గత రెండు సంవత్సరాలుగా ఆయుష్మాన్ మందులను వాడుకుంటూ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునే ప్రజలు డాక్టర్ మరియు మందుల కొరతతొ యునాని వైద్యశాల వైపు రావడమే మర్చిపోతున్నారు. కావున జిల్లా వైద్యాధికారులు సకాలంలో స్పందించి యునాని వైద్యాధికారిని పంపించి మెడిసిన్ అందుబాటులోకి వచ్చినట్లయితే యునాని వైద్యం మెరుగుపడుతుందని ప్రజలు కోరుతున్నారు. గతంలో మెడికల్ ఆఫీసర్ అందుబాటులో ఉండేవారు. అప్పుడు అనునిత్యం రద్దీగా ఉండే యునాని వైద్యంపై ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండి చికిత్సలు అందించేవారు. వారు హైదరాబాద్ కు బదిలీ పై వెళ్లారు. ఖారిమ్ అనే వ్యక్తి నుంచి ప్రజలకు అలానే వైద్యంపై మక్కువ చూపిస్తూ అనునిత్యం రద్దీగా ఉండేవారు. ఆయన కూడా హైదరాబాద్ లోని ల్యాబ్ డిప్రెషన్ పై వెళ్లినట్లు సిబ్బంది తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి మెడికల్ ఆఫీసర్ పోస్ట్ ఖాళీగా ఉండడంతో జిల్లా అధికారుల వైఖరినికి నిలువెత్తు నిదర్శనం అని ప్రజలు వాపోతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి జిల్లా స్థాయి, మండలం స్థాయి అధికారుల క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేదు అని స్పష్టంగా అర్థమవుతుందని గండీడ్ మండల ప్రజలు వాపోతున్నారు. వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్ లేక కాంపౌండర్ ఏం చేయలేని పరిస్థితిలో రోజు రావడం. వచ్చిన రోగులకు పాత మందుల రిసిప్ట్ చూసి మందులు ఇవ్వడం తప్ప చేసేదేమీ లేకుండా పోయింది. కొత్తగా వచ్చిన రోగులకు మందులు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. అనునిత్యం వైద్యం అందించే వైద్యులు అందుబాటులో లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అందుకే తక్షణమే జిల్లా అధికారులు స్పందించి గండేడ్ యునాని వైద్యుని డాక్టర్‌ను పంపించగలరని ప్రజలు కోరుతున్నారు. భగవంతు రెడ్డి. సర్పంచుల సంఘం అధ్యక్షుడు.గండీడ్. మండల కేంద్రంలోని యునాని వైద్యదికారి ప్రజలకు అందుబాటులో ఉంది సేవ అందించాలి అన్నారు. డిప్యూటేషన్ పైన వెళ్లిన ఇక్కడే పని చేయాలని గండీడ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు భగవంత్ రెడ్డి కోరుతున్నారు. జిల్లాస్థాయి అధికారులు వెంటనే స్పందించి వారిని గండేడ్ యునాని వైద్య కేంద్రం కు పంపించే విధంగా కృషి చేయాలన్నారు. లేనియెడల సమస్య తీవ్రంగా ఉంటుందని వారు హెచ్చరించారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

### రూ.5 వేల సాయం అందజేసిన బుడిగె సతీష్‌గౌడ్

మీడియా టుడే( మహబూబాబాద్ జిల్లా మే 17)

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తంగళ్లపల్లి వెంకన్న కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలిచారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ తంగళ్లపల్లి వెంకన్న కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసి తన మనసు చాటుకున్నారు. ఎవరికి ఎక్కడ ఆపద వచ్చినా పార్టీలు, కులాలకు అతీతంగా సహాయం అందిస్తూ ముందుండే ఆయన సేవాభావాన్ని నాయకులు అభినందించారు.వెంకన్న కుటుంబ సభ్యులను గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టా వెంకన్న, జమ్ముల హేమలత రెడ్డి, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు



నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ చంటి స్వామి, అర్రెం వీరస్వామి తదితరులు పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, నాయకులు భూపతి శ్రీనివాస్, కారింగుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల రాములు, ఎలమందల శ్రీనివాస్, తంగళ్లపల్లి సునీల్, పొన్నం వెంకన్న, చాంద్ పాషా, పంజరబోయిన శ్రీను, తంగళ్లపల్లి కృష్ణ, రాజేష్, బుర్ర జోగయ్య, రాంప్రసాద్, తంగళ్లపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

## జిల్లా కలెక్టర్ కె. హరిత



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే17 (మీడియా టుడే):**
ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం రోజున విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా విజయోత్సవ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కామ్డే అనిల్ కుమార్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయిలో నిలుస్తారని, ప్రభుత్వ పాఠశాలలలో నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు సహకారం అందించాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు తెలియజేసి పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్యను పెంచాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ-స్థానిక సంస్థల ఉన్నత పాఠశాలల నుండి 10వ తరగతిలో జిల్లా టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలల నుండి జిల్లా స్థాయి టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు, క్రీడలలో జాతీయ స్థాయిలో పాల్గొన్నటువంటి ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 10వేల రూపాయలు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగినది. ప్రభుత్వ-స్థానిక సంస్థల ఉన్నత పాఠశాలల నుండి మండల స్థాయి టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రము, జ్ఞాపిక అందించడంతో పాటు ఉల్లాస్ లో వాలంటీర్లుగా సేవలందించిన ఇద్దరికీ ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి లలిత, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అలీ బిన్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అహ్మద్, , ఏ సి జి ఈ జనార్ధన్, జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, కో-ఆర్డినేటర్లు లతీఫ్, శాంతి కుమార్, భాగ్యలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ సుభాష్, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి ఆర్థిక సాయంతో ఫాస్ట్ ఫుడ్ స్టాండ్ సాయం**

**నిరుపేద గణపాక సుధాకర్ గారి జీవనోపాధి కొరకు ఫాస్ట్ ఫుడ్ స్టాండును బహుకరించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి**

**ములుగు జిల్లా గోవిందరావుపేట మే 17(మీడియా టుడే)**
ములుగు జిల్లా గోవిందరావుపేట ఆదివారం రోజున గోవిందరావుపేట మండల చల్వాయి గ్రామానికి చెందిన నిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గణపాక సుధాకర్ గారి జీవనోపాధి కోసం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి ఆర్థిక సహాయంతో ఫాస్ట్ ఫుడ్ స్టాండును ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి గారు బహుకరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ ప్రజా సేవయే పరమావధిగా నా కుమారుడు అశోక్ గారు నిరంతరం సేవలు చేయడం అభినందనీయం అని, కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ముఖ్యం అని, కార్యకర్తను కాపాడుకోవడమే నాయకుల ముఖ్య లక్షణం, కార్యకర్తను కాపాడుకుంటే కాంగ్రెస్ పార్టీని కాపాడుకున్నట్లే అని, కార్యకర్తను ఆదుకున్న పార్టీ ఓడిపోయిన చరిత్ర లేదని, కార్యకర్తలే పార్టీకి బలం అని, కార్యకర్తల కష్టాలను దగ్గరుండి చూసిన నా కుమారుడు వారి కోసం ఇలా సేవలు అందించడం అభినందనీయం, అలాగే ప్రజా సేవ చేయాలనే నా ఆలోచనను శిరసా వహిస్తూ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ, ఆర్థిక భరోసా ఇస్తూ నా పేరును, కాంగ్రెస్ పార్టీ పేరును నిలబెడుతూ అశోక్ చేస్తున్న ప్రయాణం



ఎందరికో ఆదర్శనీయం అని, జీవనోపాధి లేక ఇబ్బంది పడుతున్న గణపాక సుధాకర్ కుటుంబానికి ఫాస్ట్ ఫుడ్ స్టాండ్ విరాళంగా ఇచ్చి, వారి కుటుంబానికి అండగా నిలబడిన నా వారసుడు జీవితంలో ఇంకా ముందుకు వెళ్ళి, ఇలాగే పేద ప్రజలకు సహాయం చేస్తూ, స్వంత పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటూ, నిండు నూరేళ్ళు జీవించాలని కోరుకుంటూ అశోక్ గారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తేళ్ల హరిప్రసాద్, గ్రామ కమిటి అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిదల సాంబయ్య, చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, దేవరపల్లి మల్లారెడ్డి, సామ శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో ఘనంగా సైకిళ్లు, కుట్టు మిషన్ల పంపిణీ

**లబ్ధిదారుల హర్షం- ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత**



**ములుగు జిల్లా(ఏటూరునాగారం మండలం) మే17( మీడియా టుడే)**
ములుగు జిల్లాఏటూరునాగారం మండలం లో గల స్థానిక హైస్కూల్ ఆవరణలో రోటరీ క్లబ్ (డిస్ట్రిక్ట్ 3150) ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచితంగా సైకిళ్లు, కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. అందరి బాగు కోసం అనే ఉదాత్తమైన ధ్యేయంతో, ఎటువంటి రాజకీయ పార్టీల భేదం లేకుండా, పార్టీలకు అతీతంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ మెంబర్ శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు మేజర్ గ్రామ పంచాయితీ ఏటూరునాగారం సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత సంయుక్తంగా ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం ఉదయం 9:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, రోటరీ క్లబ్ సభ్యులు మరియు మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఆర్థిక స్వావలంబనే ధ్యేయంఅర్హులైన నిరుపేదలకు ఆర్థిక అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమంలో 100 సైకిళ్లు మరియు 60 కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించే విధంగా రోటరీ క్లబ్ చేసిన ఈ సాయం పట్ల లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు తీవ్ర సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తం చేశారు. తమ కాళ్లపై తాము నిలబడటానికి ఈ కుట్టు మిషన్లు, సైకిళ్లు ఎంతో దోహదపడతాయని లబ్ధిదారులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, కాకులమర్రి ప్రదీప్ రావు, మరియు కాకులమర్రి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొని లబ్ధిదారులకు ఈ వస్తువులను అందజేశారు. ఏటూరునాగారం ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున స్వచ్ఛంద సేవా కార్యక్రమం నిర్వహించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# ములుగు అభివృద్ధికి నడుం బిగించిన యువ కౌన్సిలర్ కేశెట్టి నవీన్

**నూతన మున్సిపల్ కమిషనర్‌తో భేటీ, ప్రజా సమస్యలపై ప్రత్యేక చర్చ**


ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ మే17( మీడియా టుడే)
ములుగు మున్సిపాలిటీ ప్రజల అవసరాలే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న వార్డు కౌన్సిలర్ కేశెట్టి నవీన్ గారు తాజాగా మరో కీలక అడుగు వేశారు. ములుగు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జలగం సంపత్ గారిని శనివారం (16-05-2026) కౌన్సిలర్ కేశెట్టి నవీన్ గారు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ములుగు పట్టణ అభివృద్ధితో పాటు, ముఖ్యంగా మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల ప్రగతిపై సుదీర్ఘంగా చర్చించారు.



**బండారుపల్లి సమస్యలపై ప్రత్యేక దృష్టి**
విలీన గ్రామమైన బండారుపల్లిలోని స్థానిక సమస్యలను కౌన్సిలర్ గారు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరిస్తూ ఒక నివేదికను అందించారు. కోతుల బెడద గ్రామంలో తీవ్రంగా ఉన్న కోతుల సమస్యను నివారించాలి. డ్రైనేజ్ వ్యవస్థ మురుగునీటి పారుదల సౌకర్యాన్ని మెరుగుపరచాలి. రోడ్లు & లైటింగ్ అంతర్గత రహదారులను బాగుచేసి, వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. ఇంటి నిర్మాణాలు నూతన గృహ నిర్మాణాల అనుమతులు, ఇతర నివాస సమస్యలను పరిష్కరించాలి. కమిషనర్ సానుకూల స్పందనకౌన్సిలర్ గారు వివరించిన సమస్యలపై నూతన కమిషనర్ జలగం సంపత్ గారు సానుకూలంగా స్పందించారు. ములుగు పురపాలక సంఘం పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి, ముఖ్యంగా విలీన గ్రామాల సమస్యల పరిష్కారానికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని కమిషనర్ గారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజల హర్షం కేశెట్టి నవీన్ కౌన్సిలర్‌కు ధన్యవాదాలుచిన్న వయసులోనే కౌన్సిలర్‌గా బాధ్యతలు చేపట్టి, అనుభవజ్ఞుడిలా ప్రజా సమస్యలపై పోరాడుతున్న తీరుపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వార్థం లేకుండా, నిరంతరం వార్డు ప్రజల మధ్యే ఉంటూ వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్న కౌన్సిలర్ గారికి బండారుపల్లి మరియు ములుగు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పొడాలా కిషోర్ పాల్గొన్నారు

# తెలంగాణలో మెడికల్ షాపుల బంద్ వివాదం

**రంగంలోకి ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం - అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ,**



**ములుగు జిల్లా మే17(మీడియా టుడే)**
రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 20వ తారీకు మెడికల్ షాపులను బంద్ చేయాలని డ్రగ్గిస్టులు, కెమిస్టుల సంఘం పిలుపునివ్వగా, దానికి వ్యతిరేకంగా తెలంగాణ ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. తాము మే 20న ఎలాంటి బంద్ నిర్వహించ బోమని, యథావిధిగా ఫార్మసీలను నడిపిస్తామని సంఘం నేతలు స్పష్టం చేశారు. ఈ వివాదంపై తెలంగాణ ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర్మ శంకర్ ఒక ఉమ్మడి ప్రకటనలో డ్రగ్గిస్టుల వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అద్దె సర్టిఫికెట్ల గుట్టురట్టు -- నేతల ఘాటు విమర్శలు:నకిలీల రాజ్యం: డ్రగ్గిస్టులు, కెమిస్టులు అర్హులైన ఫార్మసిస్టుల సర్టిఫికెట్లను బయట మార్కెట్లో నెలకు ఇంత అని అద్దెకు తెచ్చుకుని వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రాణాలతో చెలగాటం: షాపుల్లో అసలైన ఫార్మసిస్టులు ఉండకపోవడం వల్ల రోగులకు తప్పుడు మందులు ఇచ్చే ప్రమాదం ఉందని, ఇది ప్రజారోగ్యంతో చెలగాటమాడటమేనని మండిపడ్డారు. అక్రమాలకు వత్తాసు: ఇలాంటి అక్రమ మెడికల్ షాపుల ప్రయోజనాల కోసమే డ్రగ్గిస్టులు బంద్‌కు పిలుపునిచ్చారని, వీరికి తాము మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. అధికారులకు డిమాండ్లు:ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం నేతలు ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్లు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డ్రగ్ కంట్రోల్ అడిషనల్ డైరెక్టర్లకు గట్టి విజ్ఞప్తి చేశారు:ఆకస్మిక తనిఖీలు: ప్రతి మెడికల్ షాపును అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలి. దుకాణాల సీజ్: కౌంటర్లలో లైసెన్స్ కలిగిన అసలైన ఫార్మసిస్ట్ లేని షాపులను, అద్దె సర్టిఫికెట్లతో నడిచే దుకాణాలను తక్షణమే సీజ్ చేయాలి. చట్టపరమైన చర్యలు: ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న అక్రమ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అసలైన ఫార్మసిస్టులు నడిపే దుకాణాలు మే 20న తెరిచే ఉంటాయని, ప్రజలకు మందుల కొరత రానివ్వబోమని సంఘం స్పష్టం చేసింది. అద్దె సర్టిఫికెట్ల దందాపై ఫార్మసిస్టులు లేవనెత్తిన ఈ అంశం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది

# భట్రాజ్ సంఘం జిల్లా అధ్యక్షునిగా అడ్లూరి కృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శిగా అడ్లూరి జగన్నాథరాజు ఎన్నిక

**ఆసిఫాబాద్, మే17 (మీడియా టుడే ):**



ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సంధ్యా కాంప్లెక్స్ లో ఆదివారం కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా భట్రాజు సంఘం తో పాటు యువజన, మహిళా విభాగం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర భట్రాజు సంఘం నాయకులు, జిల్లా ఎన్నికల అధికారి చెన్నమాధవుని శ్రీ రామరాజు, ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా నన్నపురాజు మనోజ్ రాజు లు హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భట్రాజు సంఘంజిల్లా అధ్యక్షుడిగా అడ్లూరి కృష్ణంరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగాఅడ్లూరి జగన్నాథరాజు,కోశాధికారిగాసరికొండ .శ్రీనివాస్ రాజు,గౌరవ అధ్యక్షులుగాతుమికి. శ్రీహరి రాజు,ముఖ్య సలహాదారుడుగాబొల్లెపల్లి ప్రసాద్ రాజు ఉపాధ్యక్షులుగా నీలకంఠం. సుధాకర్ రాజు,సంయుక్త కార్యదర్శిగాఅడ్లూరి .నరేందర్ రాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీగా సరస్వతి .సత్యనారాయ రాజు,కార్యవర్గ సభ్యులుగా సరస్వతి శ్రీనివాస్ రాజు,తుమికి వంశీ రాజుజిల్లా యూత్ అధ్యక్షులుగాతంగెళ్ల. సాయి ప్రసాద్ రాజు,ప్రధాన కార్యదర్శిగాసరికొండ. రేవంత్ రాజు,ఉపాధ్యక్షులుగా ఎర్రం. సాయి రాజు,సంయుక్త కార్యదర్శిగా ఎర్రం.రామరాజు.జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కాసు. వీణా దేవి,ప్రధాన కార్యదర్శిరాలుగా తంగేళ్ల .సరోజ,ఉపాధ్యక్షురాలుగా ఎర్రం.లక్ష్మి,సంయుక్త కార్యదర్శిగా నీలకంఠం. స్వర్ణలత,కోశాధికారిగాసరస్వతి. నాగాంజలి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా సరికొండ శైలజ ,కార్యవర్గ సభ్యులుగా అడ్లూరి. పూజ,నీలకంఠం. అభినయశ్రీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితుడిని పరామర్శించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా మల్లంపల్లి మండలం మే17( మీడియా టుడే)**



ములుగు జిల్లా మల్లంపల్లి మండలం గౌస్ పల్లి గ్రామానికి చెందిన తిప్పారపు కిషన్ గారు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటూ ఉండగా ఈ రోజు రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితినీ అడిగి తెలుసుకున్నారు తొందరగా కోలుకోవాలని ధైర్యం చెప్పి వారిని పరామర్శించిన మంత్రి సీతక్క గారు..మంత్రి సీతక్క గారి వెంట ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు,మండల నాయకులు,సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణానికి రూ. 1 లక్ష విరాళం అందించిన డాక్టర్ రాజా

**గ్రంథాలయం చైర్మన్ బానోత్ రవి చందర్, పోరిక రాజు నాయక్ గారికి అందజేత**



**ములుగు, మే 17( మీడియా టుడే)**
ములుగు పట్టణంలోని జనని హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజా గారు తమ ఉదారతను చాటుకున్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు జగదాంబ మేరమ యాడి ఆలయ నిర్మాణానికి ఆయన తన వంతు సహాయంగా రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయం చైర్మన్ బానోత్ రవి చందర్ గారు మరియు ఆలయ కమిటీ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు జనని హాస్పిటల్‌లో డాక్టర్ రాజా ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డాక్టర్ రాజా గారు విరాళం మొత్తాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే డాక్టర్ రాజా గారు ఆలయ నిర్మాణానికి ఇంత పెద్ద మొత్తాన్ని విరాళంగా ఇవ్వడంపై చైర్మన్ బానోత్ రవి చందర్, పోరిక రాజు నాయక్ మరియు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సమాజ శ్రేయస్సును కోరుతూ ఆయన చేసిన ఈ ఆర్థిక సహాయం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఆలయ కమిటీ తరఫున డాక్టర్ రాజా గారికి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ముఖ్య ప్రతినిధులు మరియు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# అమీనాబాద్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎన్నారై బెల్లంకొండ రవి చేయూత


**అనంతగిరి ఏప్రిల్ 17 మీడియా టుడే-:**



అమీనాబాద్ గ్రామంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్‌కు దాతగా ముందుకు వచ్చి సహకరించిన ఎన్నారై బెల్లంకొండ రవికు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణ కోసం సహాయం కోరగానే వెంటనే స్పందించి రూ. 15,116 నగదు బహుమతితో పాటు క్రీడాకారులకు డ్రస్సులు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఆయన అందిస్తున్న సహకారం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామ యువత అభివృద్ధికి, క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్న బెల్లంకొండ రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మల్లంపల్లి చెరువు తూము మరమ్మత్తు పనులు ప్రారంభం

**రైతులకు ఊరట కల్పిస్తున్న సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు**



**ములుగు జిల్లా ( మల్లంపల్లి మండలం)మే17(మీడియా టుడే)**
మల్లంపల్లి గ్రామ చెరువు తూము మరమ్మత్తు పనులను గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు గారి చొరవతో ప్రారంభించడం జరిగింది. యాసంగి పంటలు సాగు చేసిన రైతులకు తూము ద్వారా నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు గారు వెంటనే నీటి పారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, మరమ్మత్తు పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. గ్రామ రైతులకు సాగునీరు అందే విధంగా చెరువు తూము పనులు చేపట్టడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల సమస్యల పరిష్కారంలో గ్రామ పంచాయతీ ముందుండి పనిచేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు గారు, ఉప సర్పంచ్ అంకం సురేష్, జిల్లా జనరల్ సెక్రటరీ దేవేంద్ర చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిట్టి రెడ్డి రామిరెడ్డి, వార్డ్ మెంబర్ కొంగరి నరేందర్, హైమద్ పాషా, గూడెపు రాజిరెడ్డి, షాపూర్ మహేందర్, కొల్లిపాక శ్రీనివాస్, షాపూర్ సుధాకర్, ఇటకాల నరహరి, అశోక్, ఇటకాల కరుణాకర్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా టి యు డబ్ల్యు జే ఎఫ్ 4 వ మహాసభలు

**జిల్లా టియుడబ్ల్యుజేఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు**

**జిల్లా టి యు డబ్ల్యు జే ఎఫ్ అధ్యక్షులుగా టి.రామచందర్ ఎన్నిక**

**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి**

**ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్, హెల్త్ కార్డు ల ప్రక్రియను వేగవంతం చేయాలి**

**టి యు డబ్ల్యు జే ఎఫ్ వికారాబాద్ జిల్లా మహాసభ లో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 17 మీడియా టుడే**

వికారాబాద్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజేఎఫ్ 4వ మహాసభలను ఘనంగా నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం లో మరింత వేగం పెంచాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టౌజీఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏండ్ల తరబడి సమస్యలు పెండింగ్ లో ఉండటం తో జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని గుర్తుచేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా అక్రెడిటేషన్ లు లేక అష్టకష్టాలు పడ్డారని అభిప్రాయపడ్డారు. ఎట్టకేలకు అక్రిడిటేషన్ లు, ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల్లో రెండు వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ లో జర్నలిస్ట్ సంఘాల అభిప్రాయం తీసుకోకపోవడం పై నిరసన తెలిపారు. హైదరాబాద్ తో పాటు జిల్లా కేంద్రాలో మహిళా జర్నలిస్టుల సంఖ్య పెరుగుతోందనీ, వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పని చేసే చోట నుంచి ఇంటివరకు రాత్రి పూట రవాణా వసతిని ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశపెడుతున్న నూతన హెల్త్ కార్డుల పథకాన్నీ జర్నలిస్తులకూ వర్తింప చేయాలని కోరారు. సంక్షేమ పథకాలను వీలైంత తొందరగా అమల్లోకి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టుల స్వేచ్ఛను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభకు సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ షఫీ అధ్యక్షత వహించగా భారీ సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ మహాసభలో సీనియర్ జర్నలిస్టులు ఎం రవీందర్, సంజీవ, రాంచందర్, వెంకట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తీర్మానాలు**

1. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డుల మంజూరు ప్రక్రియను వెంటనే వేగవంతం చేయాలి 2. మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి. 3. ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియలో జర్నలిస్టు సంఘాల అభిప్రాయం తీసుకోవాలి 4. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను మరింత చురుగ్గా అమలు చేయాలి. శిక్షణా కార్యక్రమాలను పెంచాలి 5. వికారాబాద్ లోని జర్నలిస్టులకు స్థానికంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. నూతన ఎన్నికైన కమిటీ టిడబ్ల్యూజేఎఫ్ వికారాబాద్ జిల్లా నూతన కమిటీ 34 మంది జర్నలిస్తులతో ఎన్నికైంది. అధ్యక్షులు గా టి. రాంచందర్, కార్యదర్శి గా ఎం డీ షఫీ, ఉపాధ్యక్షులు గా ఎ.ఆనంద్, మురళి గుప్తా, కె. కృష్ణ గౌడ్ ,సి. శ్రీనివాస్, కె.పాండు, హఫీజ్, బీమాషాప్ప, సహాయ కార్యదర్శులు గా జి.మాణిక్యం, వెంకట్, బసవరాజ్, కృష్ణ, అనిల్, రాజు, మద్దులపల్లి అనిల్ కుమార్, కోశాధికారిగా బి.ప్రశాంత్ కుమార్ , క్రిడల కార్యదర్శిగా వెంకట్, కార్యవర్గ సభ్యులుగా రమేష్, చంద్రశేఖర్, ఎన్. కుమార్, అజిజ్ అలీ, ఉదయ్, మహేందర్, ఏజాజ్, జగన్, అరుణ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా ఎం రవీందర్, బి సంజీవ్, వెంకట్ రాం రెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా మాసాని వెంకటయ్య తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం కొత్త కమిటీ కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యత గురువులదే

**విద్యా విజయోత్సవంలో అదనపు కలెక్టర్ నగేష్ వెల్లడి**

**చక్కటి విద్యా బుద్ధులు నేర్పించి భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యతను ఉపాధ్యాయులు**

**సమర్థవంతంగా నిర్వహించాలని , అదనపు కలెక్టర్ నగేష్ హితవు పలికారు.**

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 17**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆదివారంప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మెదక్ నందు జరిగిన కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు విద్యా విజయోత్సవ దినం నిర్వహించారు. అతిథులుగా విచ్చేసి, అదనపు కలెక్టర్ నగేష్, డీఈఓ రాజు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వారోత్సవాలలో భాగంగా జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాలను, జిల్లా విద్యాశాఖ సాధించిన ప్రగతి గురించి డీ.ఈ.ఓ రాజు ముందుగా నివేదిక రూపంలో తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, కలలను సాకారం చేసుకునే దిశగా నిజాయితీతో ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. భవిష్యత్తులో స్థిరపడేందుకు పదవ తరగతి తరువాత ఎంచుకునే మార్గం ఎంతో కీలకం అయినందున, మీకు ఇష్టమైన సబ్జెక్టులతో కూడిన కోర్సులలో చేరాలని, ఈ విషయంలో ఎవరు ఏం అనుకుంటారో అనే సంశయాలు, మొహమాటానికి లోను కాకూడదని విద్యార్థులకు సూచించారు. ఎంచుకున్న గమ్యాన్ని ఎలా చేరుకోవాలి అనే దానిపై స్పష్టత కలిగి ఉండాలని, ఆ దిశగా అంకిత భావంతో కృషి చేస్తే తప్పకుండా లక్ష్యాన్ని చేరుకోగల్గుతారని అన్నారు. అపజయాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా నిరంతర కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడకుండా పుస్తక పఠనంను అభిరుచిగా మల్చుకోవాలని, ఇది పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. బలహీనతలను అధిగమిస్తూ, స్పష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే తప్పక విజయం వరిస్తుందని విద్యార్థులకు మార్గోపదేశం చేశారు. ఉపాధ్యాయులు అంటే తనకు ఎంతో గౌరవం అని వెల్లడించిన అదనపు కలెక్టర్, విద్యార్థులు భవిష్యత్తుకు నష్టం వాటిల్లకుండా



తమ గురుతర బాధ్యతకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని సూచించారు. అప్పుడే గురువు అనే స్థానానికి మరింత గౌరవం, వన్నె లభిస్తూ సార్థకత చేకూరుతుందని అన్నారు. తల్లిదండ్రులు బాలికల పట్ల వివక్షను చూపకుండా వారిని ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత స్థానాలలో రాణించేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంపొందిస్తూ, మెరుగైన విద్యా బోధనకై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే అన్ని ప్రభుత్వ బడులలో సీ.ఎం బ్రేక్ ఫాస్ట్ (అల్పాహారం) పథకాన్ని అమలు చేయనుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. జిల్లాస్థాయిలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ మరియు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు ప్రతి విద్యార్థికి పదివేల చొప్పున నగదు బహుపది ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు , ఏఎంఓ సుదర్శన్ మూర్తి సీఎంఓ రాజు ,ఏ ఎస్ ఓ నవీన్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు జిల్లా విద్యాశాఖ పాల్గొన్నారు

# హామీల అమలుకు పోరాట కార్యాచరణ

**-గ్రామస్థాయి నుంచి సంఘ నిర్మాణం - ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా నీరజ, లతాదేవి**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు అనుబంధం) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తినేని నీరజ, ఏపూరి లతాదేవి లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి దశల వారీగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. వైరాలో జరిగిన మహిళా సమాఖ్య 22వ మహాసభ నిర్ణయాలు, తీర్మానాలను నూతన కమిటీ ఎన్నిక వివరాలను ఆదివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. మహాసభకు 20 మండలాలు,ఐదుమున్సిపాలిటీలుకార్పోరేషన్కు ప్రాతినిధ్యం వహిస్తూ 500 మంది ప్రతినిధులు హాజరైనట్లు నీరజ, లతాదేవి లు తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగిందని సమస్యలకు సంబంధించి 14 తీర్మానాలను ఆమోదించడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మహిళలకు పలు హామీలు ఇచ్చిందని కేవలం ఉచిత బస్సు మినహా మిగిలిన ఏ హామీని నెరవేర్చలేదని నీరజ, లతాదేవి లు తెలిపారు. తులం బంగారం, మహిళలకు రూ.2,500 ప్రతి నెల ఖాతాల్లో జమ చేయడం, విద్యార్థులకు స్కూటీలు పంపిణీ తదితర పథకాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన బాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. కేంద్రం గ్యాస్, పెట్రో ధరలను పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు పెనుభారంగా మారిందని పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**నూతన కమిటీ ఎన్నిక :**

మహిళా సమాఖ్య 22వ మహాసభలో 72 మందితో జిల్లా కౌన్సిల్ను, 22 మందితో కార్యనిర్వహక వర్గాన్ని ఎన్నుకున్నట్లు నీరజ, లతాదేవి లు తెలిపారు. అధ్యక్షురాలిగా బత్తినేని నీరజ, కార్య నిర్వహక అధ్యక్షురాలిగా సిహెచ్ సీతామహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఏపూరి లతాదేవి, ఉపాధ్యక్షులుగా నల్లమోతు శైలజ, సుశీల, జమ్ముల లక్ష్మి, పుచ్చకాయల శ్రీదేవి, ఓరుగంటి ప్రమీల, కూచిపూడి ఉమ, ఖాజాబీ, నాగటి తిరుపతమ్మ, మచ్చా పద్మ, కొమ్మినేని సుజాత, కోరం కాటమ్మ లు ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండి శ్రీజ లోకేష్, కార్యదర్శులుగా మందడపు రాణి, కర్నాటి నళిని, అనంతుల శారద, గునగంటి సరోజిని, మెళ్లచెరువు లలిత, పావులూరి శ్రీలత, యంగల కృష్ణవేణి, ఎస్కె బేగం లు ఎన్నిక కాగా కోశాధికారిగా రంజాన్బీ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలోమహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పోటు కళావతి, నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, దండి శ్రీజ లోకేష్, మహిళా సమాఖ్య నిర్మాణ బాధ్యులు దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సన్మానం

**రాయికల్-మీడియా టుడే-మే 17:**

రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఆదివారం జగిత్యాల కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో సన్మానించారు. ఇటీవల ప్రకటించిన పది ఫలితాల్లో మండల స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన న్యాతగిరి సంజన, అయేషాలను....మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సన్మాన పత్రం, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా విద్యాధికారి రాము, మండల విద్యాధికారి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు రమణీ, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, పులిశెట్టి సంజయ్ కుమార్, గాలి పుష్పలత, చింత శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

**ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ బంద్‌కు పిలుపునిచ్చిన**

**ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్..**



**ములుగు జిల్లా బ్యూరో మే17( మీడియా టుడే)**

ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ బంద్‌కు పిలుపునిచ్చిన ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని డిమాండ్.. ఆన్‌లైన్‌లో నకిలీ, ప్రమాదకర మందులు సరఫరా చేస్తున్నారని ఆరోపణలు.. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ సేవలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని డిమాండ్.. మూతపడనున్న 12.40 లక్షలకు పైగా మెడికల్ షాపులు

# విద్యార్థులను సన్మానించిన మంత్రి



**జగిత్యాల మీడియా టుడే- మే 17**

సారంగాపూర్ మండలంలో మొదటి స్థానంలో నిలిచిన కేజీబీవీ విద్యార్థులు విశ్వత, వైష్ణవిలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ,జిల్లా విద్యాధికారి, జి సి డి ఓ, ఎంఈఓ తదితరులు సన్మానించారు..

# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- మొలకెత్తిన ప్రతి గింజలను ప్రభుత్వం కొంటుంది**

**భరోసా కల్పించిన పార్టీ నాయకులు**



**మహబూబ్‌నగర్. మే17(మీడియా టుడే):- మహబూబ్‌నగర్ జిల్లా**

మహమ్మదాబాద్ మండలంలో శనివారం కురిసిన ఆకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని పరిశిలించి రైతులకు ధైర్యం చెప్పిన నాయకులు తడిసిన ప్రతి ధ్యాన్యాని అలాగే మొలకేత్తైతిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పై స్థాయి అధికారులతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకు వేళ్ళి ప్రతి గింజలను ప్రభుత్వం కోనే విదంగా రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని రైతులకు భరోసా ఇస్తూ రైతులు అధైర్య పడవద్దని ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కాబట్టి రైతులకు ఇబ్బందులు పడకుండా అందుకుంటుంది అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఏ. పి.యం నిర్మల స్థానిక సర్పంచ్ రాంలాల్, డీ సీసీ మెంబర్ అనంతయ్య. మాజీ యంపిపి శాంతిరంగ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవెందర్ రెడ్డి. బీసీ సెల్ అధ్యక్షుడు ముకుందం యూత్ ప్రెసిడెంట్ సాయితేజ రెడ్డి, సర్పంచ్ ఆంజ్యానాయక్, మాజీ ఆర్ స్ స్ మెంబర్ గిరిధర్ రెడ్డి మాజీ యంపిటిసి వెణు గౌడ్, వార్డు సభ్యులు కేశవులు ,గోపాల్. రాములు. శ్రీను .వెంకటయ్య. రైతులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే నా లక్ష్యం చల్ల గురవయ్య సర్పంచ్

**మునగాల మే 17 ( మీడియా టుడే)-:**



మునగాల మండలం బరాకత్ గూడెం గ్రామం లో ఫ్లైఓవర్ నుండి రాయినిగూడెం వయా పోలేని గూడెం వెళ్లే దారి ఇరుకుగా ఇబ్బంది కరంగా ఉండటం తో గ్రామ ప్రజల ఇబ్బందులు చూడలేక గ్రామ సర్పంచ్ చల్ల గురవయ్య సొంత ఖర్చులతో ముత్యాల్మ కట్ట ను బాగు చేయించి ప్రత్యేమాన్య బై పాస్ రోడ్డును ఏర్పాటు చేశారు. ఇకపై భారీ వాహనాలు ఊళ్ళో నుండి వెళ్లకుండా చర్యలు తీసుకుంటా అని అన్నారు. వాహన దారులు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలి అని కోరారు. పదవి లేనప్పుడు కూడా సుమారుగా 500 ట్రిప్పుల మట్టి గ్రామం లోని పొలాలలోకి వెళ్లే డొంకలకి సొంత ఖర్చులతో మట్టి తొలనని, అదే విధంగా ఇప్పుడు కూడా సొంత ఖర్చులతో తాత్కాలిక రోడ్డు చేయించానని అన్నారు, నిశ్వార్థంగా పనిచేయడం వాళ్లనే గ్రామ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపించారు అని, వారి ఋణం తీర్చుకోవటానికి రెట్టింపు ఉత్సహం తో పని చేస్తానని, గ్రామ అభివృద్దే నా లక్ష్యం అని అన్నారు. కార్యక్రమం లో వార్డ్ మెంబెర్ కుమ్మరి వెంకన్న గారు తదితరులు పాల్గొన్నారు

# 2009-10 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ

**నడిగూడెం, మే 17 (మీడియా టుడే):-**



మండలంలోని కాగిత రామచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 15 సంవత్సరాల అనంతరం ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదివిన రోజుల్లో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం నిలిచిపోతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని నిర్ణయించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఆటాపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోరాట ఫలితమే కే.కే కమిటీ చీమ శ్రీనివాస్

**- ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం**

**తొమ్మిదేళ్లుగా నిరంతర ఉద్యమాలు**



**ఉప్పల్, మే 17 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గత తొమ్మిదేళ్లుగా నిర్వహించిన ఉద్యమాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం కే.కే కమిటీని ఏర్పాటు చేసిందని ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు డా. చీమ శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులను రాజకీయ పార్టీలు విస్మరించిన సమయంలో కొద్దిమంది ఉద్యమకారులతో ఫోరంను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను ఐక్యం చేస్తూ చైతన్యం కల్పించామని పేర్కొన్నారు. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఉద్యమకారులకు అందుతున్న సంక్షేమ ఫలాలు తెలంగాణలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సదస్సులు, రౌండ్‌టేబుల్ సమావేశాలు, ధర్నాలు, పాదయాత్రలు, పోస్టుకార్డు ఉద్యమాలు చేపట్టామని చెప్పారు. ఉద్యమకారుల సంక్షేమ అంశాలను రాజకీయ పార్టీల ఎన్నికల ప్రణాళికల్లో చేర్చాలని అన్ని పార్టీలను కోరినట్లు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకత్వంతో చర్చించి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ వంటి హామీలు ఎన్నికల ప్రణాళికలో చేర్చేలా కృషి చేశామని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా హామీల అమలుకోసం ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగించామని చెప్పారు. హరిహర కళాభవన్‌లో నిర్వహించిన భారీ సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ కమిటీ ఏర్పాటు విషయమై హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కమిటీ ఏర్పాటులో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.తాజాగా తార్నాకలో నిర్వహించిన సదస్సులో కూడా కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. నిజమైన ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ ఫలాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం, సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణమే ఫోరం లక్ష్యమని డా. చీమ శ్రీనివాస్ తెలిపారు. గత తొమ్మిదేళ్లుగా 33 జిల్లాల్లో మండల కమిటీలతో ఫోరం బలమైన ప్రజాసంఘంగా నిలిచిందన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 17, 2026:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట, నమ్నూర్, దొనబండ, లక్షెట్టిపేట మండలం గుల్లకోట లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని,లక్షెట్టిపేట మండలం మిట్టపల్లి, లక్ష్మీపూర్ లలో గల రైస్ మిల్లులను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియ పరిశీలించారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియ అనుసంధానంగా జరగాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వేసవి అయినందున వడదెబ్బకు గురికాకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రజలతో మాట్లాడి ఆసుపత్రిలో కల్పించిన సౌకర్యాలు, అందిస్తున్న వైద్యసేవల వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయిలో మెదక్ జిల్లా విద్యార్థుల ప్రభంజనం

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 17**



తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో 15 16 17 వ తేదిలలో TGIRD HYDERABAD ýË È]Ðq ¿±sÁ«ç¿£eT+ýË UNECEF ¿£$T{¡ýË enhancing child protection frameworks to prevent and to respond exploitation, trafficking, labour ఎజెండా అంశంలో పదిమందికి విజేతలలో 8 మంది ఎనిమిది మంది విజేతలు మెదక్ జిల్లాకు చెందినవారే అదేవిధంగా మెదక్ జిల్లా నుండి ప్రెస్ సభ్యుడిగా ఎంపికైన శంకరంపేట్ ఆర్ కు చెందిన అబ్బాయికి స్పెషల్ మెన్షన్ అవార్డు రావడం గమనార్హం యూనిసేస్ కమిటీలో భాగంగా స్పెషల్ డెలిగేటుగా పి పూజ శ్రీ హై కమెండేషన్స్ వన్ గా బి అభిజ్ఞ, హై కమెండేషన్ టు గా ఎల్ వనిషిక, స్పెషల్ మెన్షన్ గా కె అభిజ్ఞ హానరబుల్ మెన్షన్ లో టీ జయశ్రీ, ఆర్సియా ఫాతిమా, పి ఐశ్వర్య, ఏ సమీక్ష విజేతలుగా నిలిచారు వీరిలో జిల్లా స్థాయి నుండి ఎన్నికైన 11 మందిలో 9 మంది విజేతలుగా నిలవడం మెదక్ జిల్లాకు గర్వకారణం అని , ఇందుకు కారకులైన అందరికి గౌరవ జిల్లా విద్యాధికారి రాజు గారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ గా టి లింగామయ్య, జీ స్వరూపారాణి, సందీప్ కృష్ణ మరియు రిసోర్స్ పర్సనల్గా ఉన్నం రవిబాబుగ్గానూ బూరుగుపల్లి తిరనగరి నర్సింలుగ్గానూ చీుస్త్రుయిఖఅజూఖశ్రీశ్రీఎ పాల్గొన్నారు.

# కబ్జా అవుతున్న భూదాన్ భూములకు రక్షణ ఏది

## సర్వోదయ మండల్ లిరాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శంకర్ నాయక్ వై గిరిప్రసాద్





**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 17**

తెలంగాణ రాష్ట్రంలో భూదాన భూములు అక్రమనకు కబ్జాకు గురి అవుతున్న మండల్ వాటికి రక్షణ లేకుండా పోయిందని నాగర్ కర్నూల్ జిల్లా సర్వోదయ మండల్ 3 మహాసభలు కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఈరోజు జరిగినది సభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఆర్ శంకర్ నాయక్ ,వై గిరిప్రసాద్ హాజరై విమర్శించారు.ఈ మహాసభలకు అధ్యక్షత జూపల్లి రాములు ఊహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ గారు స్థాపించిన సర్వోదయ మండల్ నందు వినోబాభావే పనిచేస్తూ భూమిలేని నిరుపేదల కొరకు దేశవ్యాప్తంగా 14 సంవత్సరాలు పాదయాత్ర చేసి 46 లక్షల ఎకరాల భూములను దానపూర్వకంగా స్వీకరించడం జరిగింది ఆభూములను పేదవారికి పంచుటకు1951లో భూదాన్ బోర్డు ఏర్పాటు చేసి ఆ భూములను కొంతవరకు పంపిణీ చేయడం జరిగింది. మిగులు భూములను బడా రాజకీయవేత్తలు పేదలకు పంపిణీ చేయకుండా అడ్డుపడుతూ అక్రమనకు చేస్తున్నారు ఖమ్మంలోని వెలుగుమట్ల లోని పేద ప్రజల కూల్చడం జరిగింది. భూములను ప్రభుత్వం కాపాడి ఊదాను రోడ్డు ఏర్పాటుకు అనుకూలంగా స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ మండల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుజాత, జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి,ప్రవీణ, నవీన్,జూపల్లి రాములు,శశికళ,కుమార్,చిన్నస్వామి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సర్వోదయ మండల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీసస్ బ్లెస్సింగ్ చర్చిలో యేసయ్య ఆత్మీయ ఉజ్జీవ సభలు

## ఘనంగా నిర్వహించినస్థానిక సంఘ పాస్టర్ జాన్ రామస్వామి"

## ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బృంగిరత్నమాల ఆనంద్ కుమార్

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 17**

స్థానిక జీసస్ బ్లెస్సింగ్ చర్చి, కల్వకుర్తి మున్సిపాలిటీ లో దేవర కొండ రోడ్ నందు మే ,14 ,15 ,16 తేది లలో యేసయ్య ఆత్మీయ ఉజ్జీవ సభలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సభలలో స్థానిక సంఘ కాపరి జాన్ రామస్వామి మూడు దినములు ఉజ్జీవ సభలను ఉద్దేశించి ప్రసంగించారు దేవుని కి నమ్మకముతో యథార్థమైన మనసుతో నీ పొరుగు వారిని ప్రేమించాలని నీ తల్లి తండ్రులను సన్మానించాలనీ ఈర్ష ద్వేషాలు విడిచిపెట్టాలని ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని ఆత్మీయమైన భక్తిని అనుసరించుకోవాలని దేశం కోసం రాష్ట్రంలో ముఖ్యమంత్రి మంచి పరిపాలన అందించే విధంగా అధికారుల కోసం ప్రజాప్రతినిధులు రైతుల కోసం ప్రార్థనలు చేశారు ఇట్టి సభలకు అతిథులుగా మున్సిపల్ చైర్మన్ రత్నమాల బృంగి ఆనంద్ కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాల్ రెడ్డి హాజరై క్రైస్తవ సమాజంతో పాటు పాల్గొని ప్రసంగించారు ఈ సమావేశాలు జీసస్ బ్లెస్సింగ్ చర్చ్ సభ్యులు డి ఎఫ్రా బి,శేఖర్,కే విజయ్ కుమార్, హెచ్ నరేష్,రమేష్, యెహోరాం,పి.జాన్ స్టివెన్ సన్ మరియు సంఘస్తులు నిర్వహించారు





కల్వకుర్తి మున్సిపాలిటీ మరియు పరిసర సంఘాల నుండి అనేకులు ఈ మీటింగ్లలో పాల్గొని దేవుని మహిమ పరిచారు పాస్టర్ జయరాజు పాస్టర్ కృపా శేఖర్ పాస్టర్ ప్రభాకర్ పాస్టర్ ఆనంద్ కుమార్, పాస్టర్ తిమోతి పాస్టర్ డానియల్ రాజ్ పాస్టర్ జాన్ బుచ్చయ్య పాస్టర్ భాస్కర్ పాస్టర్ శేషు పాస్టర్ జోసఫ్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొని కల్వకుర్తి పట్టణ క్షేమం కొరకు అభివృద్ధి కొరకు ప్రార్థనలు చేశారు

# భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యత గురువులదే

## విద్యా విజయోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ వెల్లడి



**నిజామాబాదు, మే 17 (మీడియా టుడే ప్రతినిధి):** చక్కటి విద్యా బుద్ధులు నేర్పించి భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యతను ఉపాధ్యాయులు సమర్ధవంతంగా నిర్వహించాలని నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో విద్యా విజయోత్సవ దినం నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ తో పాటు రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వారోత్సవాలలో భాగంగా జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాలను, జిల్లా విద్యాశాఖ సాధించిన ప్రగతి గురించి డీ.ఈ.ఓ అశోక్ ముందుగా నివేదిక రూపంలో తెలియజేశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, భావి భారత పౌరులైన విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత గురువులదేనని, అందుకే సమాజంలో గురువులకు ఎంతో గౌరవం, గొప్ప స్థానం ఉందని గుర్తు చేశారు. 2047 వరకు భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలనే ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పాన్ని సాకారం చేసేవిధంగా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఏ లక్ష్య సాధనకైనా చదువు ఎంతో తోడ్పాటును అందిస్తుందని, విద్యతో కూడి ఉన్న జీవితం ఉన్నతంగా ఉంటుందని అన్నారు. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్న ఫలితంగా ప్రైవేట్, కార్పోరేట్ స్కూల్స్ కు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు నమోదు చేస్తున్నాయని, నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ బడుల విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం అని అన్నారు. అయితే విద్యార్థులు కేవలం మార్కుల సాధనకే పరిమితం కాకుండా, నాణ్యమైన విద్యను ఆర్జించాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో మెలుగుతూ, నైతిక విలువలను పెంపొందించుకోవాలని, తల్లిదండ్రులు, గురువుల ఆశీర్వాదం ఉన్నప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగల్గుతామని ఉద్బోధించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, కలలను సాకారం చేసుకునే దిశగా నిజాయితీతో ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. భవిష్యత్తులో స్థిరపడేందుకు పదవ తరగతి తరువాత ఎంచుకునే మార్గం ఎంతో కీలకం అయినందున, మీకు ఇష్టమైన సబ్జెక్టులతో కూడిన కోర్సులలో చేరాలని, ఈ విషయంలో ఎవరు ఏం అనుకుంటారో అనే సంశయాలు, మొహమాటానికి లోను కాకూడదని విద్యార్థులకు సూచించారు. ఎంచుకున్న గమ్యాన్ని ఎలా చేరుకోవాలి అనే దానిపై స్పష్టత కలిగి ఉండాలని, ఆ దిశగా అంకిత భావంతో కృషి చేస్తే తప్పకుండా లక్ష్యాన్ని చేరుకోగల్గుతారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన స్వీయ అనుభవాలను గుర్తు చేసుకుంటూ, అపజయాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా నిరంతర కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడకుండా పుస్తక పఠనంను అభిరుచిగా మల్చుకోవాలని, ఇది పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. బలహీనతలను అధిగమిస్తూ, స్పష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే తప్పక విజయం వరిస్తుందని విద్యార్థులకు మార్గోపదేశం చేశారు. ఉపాధ్యాయులు అంటే తనకు ఎంతో గౌరవం అని వెల్లడించిన కలెక్టర్, విద్యార్థులు భవిష్యత్తుకు నష్టం వాటిల్లకుండా తమ గురుతర బాధ్యతకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని సూచించారు. అప్పుడే గురువు అనే స్థానానికి మరింత గౌరవం, వన్నె లభిస్తూ సార్థకత చేకూరుతుందని అన్నారు. తల్లిదండ్రులు బాలికల పట్ల వివక్షను చూపకుండా వారిని ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత స్థానాలలో రాణించేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంపొందిస్తూ, మెరుగైన విద్యా బోధనకై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే అన్ని ప్రభుత్వ బడులలో సీ.ఎం బ్రేక్ ఫాస్ట్ (అల్పాహారం) పథకాన్ని అమలు చేయనుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ మాట్లాడుతూ, విద్యారంగ ప్రాధాన్యతను గుర్తెరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖను తన వద్దే ఉంచుకున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతి సదుపాయాలను కల్పిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళను నెలకొల్పుతోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావిస్తూ వారికి నాణ్యమైన విద్యను బోధించాలని, వారి భవిష్యత్తుకు చక్కటి బాటలు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్ళలో అత్యధిక మార్కులు సాధించి జిల్లా టాపర్లుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారాలు, బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహూకరించారు. బాల సాహిత్య విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను అతిథులు తిలకించారు. ఈ కార్యక్రమంలో బీ.సీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు నర్సయ్య, కృష్ణవేణి, జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ, డీసీఈబీ సెక్రెటరీ సీతయ్య, జీఈసీఓ భాగ్యలక్ష్మి, ఎం.ఈ.ఓలు, హెచ్.ఎంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాలకు తరలండి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

**ఎంఆర్పీఎస్ నాయకులు**

**- ఉప్పల్‌లో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ మరియు అనుబంధ సంఘాల**

**జిల్లా కార్యవర్గ సమావేశం**

**ఉప్పల్, మే 17 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ కేంద్రంలోని రాజీవ్ కళ్యాణ మండపంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ మరియు అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశపాక రామ్‌చందర్ మాదిగ, జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్‌వై అశోక్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు "గ్రామాలకు తరలండి" కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లోని



విద్యార్థులను చైతన్యపరిచి సాధించిన వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు అందరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ఉద్యమాన్ని బలోపేతం చేసి మందకృష్ణ మాదిగ కార్యాచరణను విజయవంతం చేసే దిశగా మేడ్చల్ జిల్లా కమిటీ ముందుండి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని శివ, తోకట్ట నరేష్ మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోరపాక అంజి మాదిగ, మాదిగ యువసేన అధ్యక్షుడు దబిలిపురం పరశురాం, మహిళా సమైక్య అధ్యక్షురాలు సలోమి, బండారి సాయి, మైసగళ్ల శివ మాదిగ, మేడ సంజీవ్, జీడిపల్లి శివ మాదిగ, రామకృష్ణ మాదిగ, బాలకృష్ణ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు దండు శివకృష్ణ మాదిగ, మాదిగ జర్నలిస్టు ఫోరం ఇడపాక సురేష్ మాదిగ, ఏళ్ల సంతోష్ కుమార్, వంశీ, యోగేష్, బొడ్డు శివ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 17**

ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ దంపతులు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డిజిటల్ జనగణన కార్యక్రమంలో తమ వివరాలను నమోదు చేసుకుని ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో జరుగుతున్న డిజిటల్ జనగణన కార్యక్రమంలో భాగంగా, ప్రతి పౌరుడు ప్రొవిజనల్ గైడ్‌లైన్స్ ప్రకారం తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, జనగణనలో భాగస్వామ్యులు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉందన్నారు జనాభా గణన, గృహ బాబితా కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని ప్రజలు తమ సమయాన్ని ఆదా చేసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడానికి ఈ డేటా ఎంతో ఉపయోగపడుతుంది. తెలిపారు

## విధులలో నిబంధనలు పాటించని పంచాయతీ కార్యదర్శి సస్పెండ్ జిల్లా కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్ (మీడియా టుడే)మే 16**

విధులలో నిబంధనలు పాటించని పంచాయితీ కార్యదర్శి సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దహేగాం మండలం బిబ్రా గ్రామపంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్ లు కార్యదర్శిపై చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేసిన విచారణలో పంచాయతీ కార్యదర్శి డి.సుమలత గ్రామపంచాయతీ తీర్మానం, సర్పంచ్, ఉపసర్పంచ్ ఆమోదం లేకుండా 1 లక్ష 2 వేల 297 రూపాయల నిధులను నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేశారని, ఇతర చెల్లింపులలో నిబంధనలు పాటించలేదని తేలడంతో సదరు పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతిలో నిధులు చెల్లింపు పారదర్శకంగా చేయాలని, నిబంధనలు అతిక్రమించినా, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**మీడియా టుడే గరిడేపల్లి మే 17:**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదికలోని విద్య వార్షికోత్సవంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరిడేపల్లి నందు 10వ తరగతి, లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని మొదటి స్థానం ఎన్. మణి బ్రహ్మచారి(548) మార్కులు రెండవ స్థానం, కే .రామ్ చరణ్ ( 526) మార్కులు మార్కులుమూడువ స్థానం జి .మనోజ్ (512) ల్లోని విద్యార్థులకు అదేవిధంగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల పదవ తరగతి మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ విద్యార్థులను సన్మానం చేయడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపానుగోతు చ త్రు నాయక్ తో పాటు ప్రధానోపాధ్యాయులు సువర్ణ, నరసకుమారి, కనకయ్య, నాగమణి ,పిచ్చయ్య, వీరబాబు ,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జే సాయిల్ , కాజా మొహినుద్దీన్ , సత్యనారాయణ , శోభన, సునీల రాణి, ధనలక్ష్మి, నాగరాజు, నాగేందర్ , హుస్సేన్ , కృష్ణ ప్రసాద్,గోవిందు రెడ్డి సి ఆర్ పి రామకృష్ణ గౌడ్,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజీవ్ మెమోరియల్ జ్యోతి యాత్ర కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**నిజామాబాదు, మే 17 (మీడియా టుడే ప్రతినిధి):**



తమిళనాడు రాష్ట్రం చెన్నై నుండి బయలుదేరిన రాజీవ్ మెమోరియల్ జ్యోతి యాత్ర కు ఈ రోజు నిజామాబాద్ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి , బొబ్బిలి రామకృష్ణ సాధారణంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను దేశం గర్వంగా స్మరించుకుంటోందనీ. 1944 ఆగస్టు 20న జన్మించిన రాజీవ్ గాంధీ 1984 నుండి 1989 వరకు భారత దేశ 6వ ప్రధానమంత్రిగా సేవలందించారన్నారు.ఆయన పాలనలో టెలికమ్యూనికేషన్, సాంకేతిక విజ్ఞానం, విద్యా రంగాల్లో కీలక సంస్కరణలు చేపట్టి ఆధునిక భారత నిర్మాణానికి బలమైన పునాది వేశారన్నారు. యువత సాధికారత, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారూ అని అన్నారు.ఆధునిక భారత దేశ నిర్మాణానికి ఆయన కలిగిన దూరదృష్టి నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తోందనీ ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీత కార్మికుల కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్,రాష్ట్ర మాజీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగడం సుమన్,డిసిసి ఉపాధ్యక్షులు కౌడపు శరత్, డైరెక్టర్ రఘు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 17, 2026:**

విద్యార్థులు కష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక– 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా వారోత్సవాలు - విద్య విజయోత్సవ దినోత్సవం కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు పైతరగతులలో మరింత నిబద్ధత, క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని, కష్టపడి చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులు ఈ విజయమే అంతిమం అనుకోకూడదు అని, భవిష్యత్తులో మరింత కృషి చేస్తూ ఎంచుకున్న రంగాలలో విజయం సాధించాలని తెలిపారు.జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలో 91.4 శాతం, 2024-25 లో 96.54 శాతం, 2025-26 లో 97.20 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందుంటున్నారని, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడ్పాటుతో సాధ్యమైందని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 1 లక్ష 27 వేలు ఉండగా 2025- 26 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 5000 పెరిగి 1 లక్ష 32 వేలుగా నమోదు అయిందని, తద్వారా 3.75 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా పని చేస్తున్నాయనడానికి విద్యార్థుల సంఖ్య, ఉత్తమ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. అనంతరం జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాల విద్యార్థులను సన్మానించి ప్రభుత్వం ప్రకటించిన ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రము, జ్ఞాపికలను అందజేశారు. అమ్మకు అక్షరమాల(ఉల్లాస్) కార్యక్రమంలో విశేషంగా సేవలు అందించిన వాలంటీర్లకు, రాష్ట్రస్థాయిలో కళా వైభవం, హస్త కళలలో జిల్లా నుండి పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంస పత్రాలు, జ్ఞాపిక లు అందజేశారు.ప్రభుత్వ. స్థానిక సంస్థల పాఠశాలల్లో 10వ తరగతిలో లసెట్టి శ్వేత (582), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్, జాడి ఆంజనేయ ప్రసాద్ (577), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలమడుగు, కట్ల సాకేత (577), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ సాధించారని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలల విభాగంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో మెండు అమూల్య (992) ఎం.పి.సి., తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల, కొమ్మల స్వతంత్ర (992) ఎం.పి.సి.,, తెలంగాణ మోడల్ స్కూల్ కాసిపేట, నక్క ఊర్వశి (991) బై.పి.సి., కేజీబీవీ మంచిర్యాల, అలిపి రెడ్డి వైశాలి (966), తెలంగాణ మోడల్ స్కూల్- మంచిర్యాల, పాల్య స్రవంతి (986), కేజీబీవీ-తాండూర్, ఎం పి హెచ్ డబ్ల్యు విభాగం సాధించారని తెలిపారు.ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగంలో గుడిమల్ల శ్రీ వర్షిని, 9వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆస్నాద్ -అండర్ 17-వాలీబాల్ లో జాతీయస్థాయి, గాలి పెల్లి అను, 9వ తరగతి,, తెలంగాణ మోడల్ స్కూల్ మందమర్రి, అండర్ 17 ఫుట్ బాల్ జాతీయస్థాయి, కారు విష్ణు 8వ తరగతి, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల బెల్లంపల్లి ,అండర్ 14 సాఫ్ట్ బాల్, జాతీయస్థాయిలో ఫలితాలు సాధించారని తెలిపారు.హస్త కళలు, సాంస్కృతిక దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన పోటీలో మంచిర్యాల జిల్లా నుండి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు పొందిన బండ శాంకరి, స్కూల్ అసిస్టెంట్, జిల్లా .. పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యంపల్లి, కాసిపేట మండలం, సుంకరి లక్ష్మి, స్కూల్ అసిస్టెంట్, ఎంపి,యు.పి.యస్. రడగంబాల బస్తి, బెల్లంపల్లి మండలం, బొలిశెట్టి బుచ్చన్న, ఎస్ జి టి, ఎంపీపీఎస్ గుడి రేవు, దండేపల్లి మండలం, ఏ.వెంకటరాజమ్మ, ఎస్జీటీ ఎంపీపీఎస్, విద్యానగర్, మందమర్రి మండలం లను జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్తలు ముత్యబోయిన భరత్ కుమార్, జంబోజు సత్తయ్య, కె.విజయలక్ష్మి, కుమ్మరి కృష్ణమూర్తి, అడిచెర్ల రాజ్ కుమార్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

### దేశ భవిష్యత్తు ప్రణాళికా రూపకల్పనలో జనగణన అత్యంత కీలకం

### అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 17**



ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని దేశ భవిష్యత్తు ప్రణాళికా రూపకల్పనలో జనగణన అత్యంత కీలకంఅని అదనపు కలెక్టర్ నగేష్ వెల్లడించారు. ఆదివారం హవేలీఘనాపూర్ మండలం, బైతోలే గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శించి, . అలాగే బైతోలే గ్రామంలోని హెచ్‌పిబి నెం.38లో జనగణన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా గోదాములకు తరలించడం జరుగుతుందని, గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. వరి ధాన్యం దిగుమతిని త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. జనగణన ప్రక్రియలో భాగంగాబైతోలే గ్రామంలోని ఇంటింటికీ వెళ్తున్న ఎన్యూమరేటర్లతో మాట్లాడి, వివరాల నమోదు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.హెచ్‌పిబి నెం.38లో జనగణన ఎన్యూమరేటర్ మరియు సూపర్‌వైజర్‌కు సమాచారాన్ని కచ్చితంగా సేకరించాలని ఆదేశించారు.స్వాతంత్ర్యం తర్వాత ఇది 16వ జనగణన అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి జనగణన ఇదే కావడం విశేషమన్నారు. ఈసారి తొలిసారిగా డిజిటల్ విధానంలో సర్వే నిర్వహిస్తున్నామని, ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే 'స్వీయ గణన' విధానాన్ని కూడా ప్రవేశపెట్టామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 18న వరద ముందస్తు నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్

**నమూనా కసరత్తు**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి.**

**ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

**ములుగు జిల్లా బ్యూరో మే17(మీడియా టుడే)**



రాబోయే వర్షాకాలంలో వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ నెల 18వ తేదీ సోమవారం జిల్లాలో 'మాక్ ఎక్సర్సైజ్' (నమూనా కసరత్తు)ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరదలు సంభవించినప్పుడు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన వాస్తవిక చర్యలను, అధికారుల సన్నద్ధతను పరీక్షించేందుకే మే 18న ములుగు పట్టణంలోని వివేకానంద కాలనీ, కృష్ణన్ కాలనీ, పల్సాబ్‌పల్లి ప్రాంతాలలో ఈ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఎక్సర్సైజ్‌లో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఎవాక్యుయేషన్ చర్యలు, సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్స్ మరియు పునరావాస కేంద్రాల ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రెవెన్యూ, పోలీస్, ఎస్ డి ఆర్ ఎఫ్ ప్రత్యేక బృందాలు, ఫైర్, హెల్త్, మున్సిపల్ శాఖలు పరస్పర సమన్వయంతో వేగంగా ఎలా స్పందించాలనే అంశంపై ఈ కార్యక్రమం దోహదపడుతుందని వివరించారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడమే లక్ష్యంగా అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఫ్యూచర్ సిటీ ఫార్మసిటీ పేరుతో రైతుల భూముల స్వాధీనం ఆపాలి

యాచారం, మే 17(మీడియా టుడే)



ఫార్మసిటీ పేరుతో రైతులకు పూర్తి పరిహారం చెల్లించకుండా ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకోవడం తీవ్ర అన్యాయమని కుర్మిద్ద వార్డు సభ్యులు మడ్డి సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల జీవనాధారమైన భూములను బలవంతంగా లాక్కోవడం తగదు అన్నారు.ప్రభుత్వం వెంటనే కోర్టు ఆదేశాలను అమలు చేసి రైతులకు పూర్తి న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. రైతుల హక్కులను కాలరాస్తూ భూములు స్వాధీనం చేసుకోవడం ఆపాలి.రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఐ(ఎం) పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందనీ తెలిపారు.

# శ్రీ సాయి విద్యానికేతన్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**17 సంవత్సరాల తరువాత కలిసిన బాల బాలికలు**

**ఆనంద బాష్పాల ఆలింగనలతో వికసించిన విద్యానికేతన్ పాఠశాల ప్రాంగణం**

**ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 17 : చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ 17 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ద్వారా ఒక చోటికి చేరి బాల బాలికలుగా మారి ఆనంద భాష్పాల ఆలింగనాల సంతోషంతో తడిసి ముద్దయిపోయారు. ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామ శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో 2008 - 2009 సంవత్సరంలో పదవ తరగతి విద్యను పూర్తి చేసుకొని రాష్ట్రాలు దేశాలు దాటి ఉన్నత స్థాయికి చేరుకున్న విద్యార్థులంతా ఆదివారం ఆ...పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా పాఠశాల ప్రాంగణంలో ఏకమయ్యారు. అంబరాన్ని దాటిన ఆనందాల నడుమ చిన్ననాడు స్కూల్ విద్యార్థులుగా గడిచిన జీవితాన్ని గుర్తుచేసుకునే క్రమంలో అల్లర్లు, ఆటలు పాటలు కోపాలు కొట్లాటలు అలకలు స్కూల్ యూనిఫాంలో విద్యార్థి దశను మనసులో నెమరు వేసుకుంటూ ఆనంద ఉత్సవం జరుపుకున్నారు “ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం “ అనే నినాదంతో సాగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మదిలో చెరపలేని అపూర్వ గడియాల అనుభూతిగా మిగిలిపోయింది. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ సుదగోని రమేష్ , ప్రిన్స్ పల్ కల్యాణి, ఉపాద్యులు కవిత, తిరుపతి, సంజీవ్, సంతోష్ లను పూలమాలలు వేసి శాలువాలు కప్పి జ్ఞాపికలను బహుకరించి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయుల బృందం , పూర్వ విద్యార్థుని , విద్యార్థులు బృందం పాల్గొన్నారు

## అకాల వర్షానికి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు.

మహబూబ్‌నగర్, మే,17(మీడియా టుడే):-



మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని మన్సూర్ పల్లి గ్రామంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి కరెంటు వైర్లపైన చెట్లు ఊడిపడి వైర్లు తగ్గి పడటంతో పాటు స్తంభాలు నెలకొరిగాయి. దాదాపు అర కిలోమీటర్ మేరా స్తంభాలు నెలకొరిగాయి నూతనంగా నిర్మించిన స్తంభాలు కలెక్షన్ ఇవ్వకపోవడంతో ఎలాంటి ప్రాణం నష్టం జరగలేదు. దాంతో ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు. అధికారులు సకాలంలో స్పందించి మరమ్మతులు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# వడదెబ్బతో అంగన్వాడి టీచర్ చాగర్తి లత మృతి

భూపాలపల్లి / గణపురం మీడియా టుడే మే 17



గణపురం మండలంలో బుద్ధారం గ్రామం బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రం టీచర్ చాగర్తి లత వడదెబ్బతో ఆదివారం ఉదయం కన్నుమూశారు శనివారం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసి ఇంటికి తిరిగి వస్తుండగా ఆమె తీవ్ర అస్వస్థతకు గురయ్యారు కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ లత మృతి చెందారు అని కుటుంబ సభ్యులు తెలిపారు దీంతో గ్రామంలో విషాదఛాయలు

# వందోసారి రక్తకణాలు దానం

జగిత్యాల-మీడియా టుడే-మే 17:



ధర్మపురి పట్టణానికి చెందిన కొండ్ల మర్గరేట్ అనే మహిళ రక్త కణాలు తక్కువ కావడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ కావడంతో పరీక్షించిన వైద్యులు బి పాజిటివ్ రక్తకణాలు కావాలని కుటుంబ సభ్యులకు తెలుపగా జూనియర్ అసిస్టెంట్ మహ్మద్ బాబుజాన్ ఎస్డిపి రక్తకణాలు దానం చేశారు. వందోసారి రక్తకణాలు దానం చేసిన బాబుజాన్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదరికాన్ని రూపుమాపే శక్తివంతమైన ఆయుధమే విద్య

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి.**

**అక్షర జ్ఞానం మనిషిని సమాజంలో ఉన్నతమైన వ్యక్తిగా నిలబెడుతుంది.**

**విద్యారంగంలో ములుగు జిల్లాకు విశిష్ట గౌరవం లభించింది.**

**ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో కార్పొరేట్ స్థాయికి మించిన నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుంది.**

**ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు.**

**అన్ని జిల్లాల చూపు.... ములుగు జిల్లా వైపు....**

**అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, విద్యాశాఖ అధికారులను అభినందించిన...**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**




ములుగు జిల్లా బ్యూరో మే17( మీడియా టుడే)

సమాజంలోని పేదరికం రూపుమాపే అత్యంత శక్తివంతమైన ఆయుధం కేవలం విద్య మాత్రమేనని, అక్షరజ్ఞానం మనిషిని సమాజంలో ఉన్నతమైన వ్యక్తిగా నిలబెడుతుందని, ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో కార్పొరేట్ స్థాయికి మించిన నాణ్యమైన విద్య ప్రభుత్వం పాఠశాలలోని విద్యార్థులకు అందుబాటులో ఉందని, విద్యారంగంలో ఏజెన్సీ ములుగు జిల్లాకు ప్రత్యేకమైన విశిష్టత లభించిందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల చూపు ములుగు జిల్లా వైపే ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్య విజయోత్సవ దినోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర గేయాలాపనతో ప్రారంభించారు.10వ తరగతి, ఇంట్మడియట్, క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు,ప్రశంసా పత్రాలు, తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ద్వారా ఒక్కొక్కరికి పదివేల రూపాయల నగదు ప్రోత్సాహం, పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మంత్రి అనసూయ సీతక్క లాప్ టాప్ లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా పాలన లక్ష్యాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటుగా, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేలా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఇటీవల కాలంలో విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి స్థానంలో నిలవడం గర్వకారణంగా ఉందన్నారు.విద్యా రంగంలో ములుగు జిల్లా సాధిస్తున్న పురోగతిని మంత్రి కొనియాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, డిజిటల్ తరగతుల ఏర్పాటు, ప్రత్యేక ప్రణాళిక, ఉపాధ్యాయుల తల్లిదండ్రుల కృషి వల్ల మంచి ఫలితాలు వచ్చాయన్నారు.విద్యార్థుల విజయానికి నిరంతర కృషి, సాధన ఎంతో అవసరమని పేర్కొన్నారు. వైఫల్యాలకు కుంగిపోకుండా ప్రయత్నాన్ని కొనసాగించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఫలితాలలో బాలికలే ఎక్కువ సంఖ్యలో సాధించిన విజయాలను అభినందిస్తూ, ములుగు జిల్లాకు చారిత్రాత్మక నేపథ్యం ఉందని, సమ్మక్క-సారలమ్మ, రాణి రుద్రమదేవి వంటి వీరనారుల స్ఫూర్తితో విద్యార్థులు మరింతగా రాణించాలని కోరారు. ఏటూరునాగారంలో పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబం గ్రూప్ వన్ ఆఫీసర్ ఋూ గా ఎంపికైన ప్రవీణ్ కుమార్, టైర్ల షాపు నడుపుకునే వ్యక్తి కుమార్తె మల్లంపల్లికి చెందిన అమ్మాయి ఋూ గా ఎంపికైన వారి వృత్తాంతాలను ఉదహరిస్తూ, కష్టపడి చదివితే ఎలాంటి నేపథ్యం ఉన్నవారైనా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని నిరూపించారన్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మాట్లాడుతూ మౌలిక వసతులు లేని ప్రాంతాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉద్దేశంతో రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి విధంగా ములుగు ఏజెన్సీ ప్రాంతంలో కంటైనర్ పాఠశాలలను ప్రారంభించి విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందని స్థానిక మంత్రి సీతక్క కు విద్యపై అపారమైన శ్రద్ధ ఉందనడానికి మంచి నిదర్శనం అన్నారు. గత సంవత్సరం వచనం ఫలితాలలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, ఈ సంవత్సరం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకొని మంత్రి సీతక్క ఆధ్వర్యంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రథమ స్థానంలో నిలవాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా విద్యాశాఖ అధికారి గా బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు... తెలియజేశారు, పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. రాబోయే రోజులలో ఈ విజయ స్ఫూర్తిని కొనసాగిస్తూ మరిన్ని మెరుగైన ఫలితాలు విజయాలు సాధించడానికి కృషి చేస్తూ క్షేత్రస్థాయిలో పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వీరేందర్, డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు శ్యామ్ సుందర్ రెడ్డి, రజిత, అడల్ట్ ఎడ్యుకేషన్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్, టాస్ ఉల్లాస్ ములుగు జిల్లా కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు, మండల విద్యాశాఖ అధికారులు వజ్జా తిరుపతి, కొయ్యడ మల్లయ్య, సాంబశివరావు, అవార్డు పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు విద్యాభిమానులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై రామన్ గౌడ్

**ఫోక్సో, సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన ఎస్సై రామన్ గౌడ్**

మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, మే 17 :

ప్రజల భద్రత మా బాధ్యత.. సమాజంలో జరుగుతున్న నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి” అని చిన్నంబావి మండల ఎస్సై రామన్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో వివిధ గ్రామాల వారికి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కోసం అమలులో ఉన్న ఫోక్సో చట్టం గురించి వివరించారు. చిన్నారులపై వేధింపులు, దాడులు, అనుమానాస్పద ఘటనలు చోటుచేసుకున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బాధితులకు చట్టపరమైన రక్షణ కల్పించేందుకు పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు.ఇటీవల రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఫోన్ కాల్స్, లింకులు, సోషల్ మీడియా సందేశాల ద్వారా మోసగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని పేర్కొన్నారు.ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. బాల్య వివాహాల వల్ల




బాలికల చదువు, ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వివిధ గ్రామాలవారు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మారూర్ జెడ్పిహెచ్ ఎస్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

మీడియా టుడే న్యూస్ మే 17 చిన్నంబావి

?ఘనంగా జెడ్ పి హెచ్ ఎస్ పెదమారూర్ 2022-23 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక?పెదమారూర్:స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 2002-2003 విద్యాసంవత్సరం పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక ( గెట్ టుగెదర్ ) పాఠశాల ప్రాంగణంలో ఎంతో ఘనంగా మరియు ఉల్లాసంగా జరిగింది. పాఠశాల విడిచి వెళ్లిన తర్వాత విద్యార్థులందరూ ఒకే వేదికపైకి రావడం అందరిలోనూ ఎంతో సంతోషాన్ని నింపింది.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తమ ప్రియతమ గురువులు విష్ణు సార్, అనంత రెడ్డి సార్, చెన్నయ్య సార్, వెంకన్ గౌడ్ సార్, బాలస్వామి సార్, మోహన్ సార్, మరియు ఈశ్వర్ రెడ్డి సార్‌లను విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, పాదాభివందనం చేసి తమ కృతజ్ఞతను చాటుకున్నారు.?ఈ ఆత్మీయ కలయికలో 2002-2003 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులైన సంపత్ కుమార్, శాలు, ప్రవీణ్, రాజేంద్ర ప్రసాద్, పరుశరామ్, మాధవి, హుసేనమ్మ. విజయలక్ష్మిలతో పాటు ఇతర




విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ విద్యార్థులు తాము పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు పలకరించుకుంటూ, తమ ప్రస్తుత విద్యాభ్యాసం మరియు భవిష్యత్తు ఆశయాలను గురువులతో పంచుకున్నారు.?ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన ఉన్నత చదువులు చదివి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజంలో పాఠశాల కీర్తినిపెంపొందించాలని ఆకాంక్షించారు.?విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఎంతో భావోద్వేగాల మధ్య, సంతోషకరమైన వాతావరణంలో ముగిసింది. చివరగా గురువులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సమూహ (గ్రూప్ ఫొటోలు) దిగారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### ప్రభుత్వ పాఠశాలల ఫలితాలను విస్తృతంగా ప్రచారం చేయాలి ఎమ్మెల్యే విజయరమణ రావు



**మే 17పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :**

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానించి, వారికి రూపాయలు 10 వేల చొప్పున నగదు బహుమతి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ, ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకున్న 98 మందికి పైగా విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం ఆనందదాయకమన్నారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్‌మాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గత రెండేళ్లుగా విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీకరణ పనులు, టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, చిన్నపాటి మరమ్మత్తులు వంటి అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రంగా సందర్శించిన తెనుగువాడ పాఠశాల అప్పట్లో శిథిలావస్థలో ఉండేదని, అనంతరం దానిని పూర్తిగా ఆధునీకరించి అద్భుతంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం సంతోషకరమన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో 10వ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థులు ఉన్నారని, మిగిలిన ఐదు గ్రామీణ మండలాల్లో 138 మందికి పైగా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరందరికీ రాబోయే రోజుల్లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మరింత గుర్తింపు లభించడంతో పాటు ఉపాధ్యాయులు, హెడ్‌మాస్టర్లు చేసిన కృషి సమాజానికి తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. వచ్చే ఏడాది సన్మానించే విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని, ప్రతి హైస్కూల్ పరిధిలో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇంటర్ చదివే దశలో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు గురయ్యే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్, హెల్త్ కార్డు ల ప్రక్రియను వేగవంతం చేయాలి

### టి డబ్ల్యూ జె ఎఫ్ వికారాబాద్ జిల్లా మహాసభ లో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య




**వికారాబాద్ జిల్లా మే 16**

వికారాబాద్ జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం లో మరింత వేగం పెంచాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏండ్ల తరబడి సమస్యలు పెండింగ్ లో ఉండటం తో జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని గుర్తుచేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా అక్రెడిటేషన్ లు లేక అష్టకష్టాలు పడ్డారని అభిప్రాయపడ్డారు. ఎట్టకేలకు అక్రిడిటేషన్ లు, ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల్లో రెండు వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ లో జర్నలిస్ట్ సంఘాల అభిప్రాయం తీసుకోకపోవడం పై నిరసన తెలిపారు. హైదరాబాద్ తో పాటు జిల్లా కేంద్రాలో మహిళా జర్నలిస్టుల సంఖ్య పెరుగుతోందనీ, వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పని చేసే చోట నుంచి ఇంటివరకు రాత్రి పూట రవాణా వసతిని ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశపెడుతున్న నూతన హెల్త్ కార్డుల పథకాన్నీ జర్నలిస్టులకూ వర్తింప చేయాలని కోరారు. సంక్షేమ పథకాలను వీలైంత తొందరగా అమల్లోకి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టుల స్వేచ్ఛను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఈ మహాసభకు సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ షఫీ అధ్యక్షత వహించగా భారీ సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ మహాసభలో సీనియర్ జర్నలిస్టులు ఎం రవీందర్, సంజీవ, రాంచందర్, వెంకట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తీర్మానాలు 1. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డుల మంజూరు ప్రక్రియను వెంటనే వేగవంతం చేయాలి 2. మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి. 3. ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియలో జర్నలిస్టు సంఘాల అభిప్రాయం తీసుకోవాలి 4. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను మరింత చురుగ్గా అమలు చేయాలి. శిక్షణా కార్యక్రమాలను పెంచాలి

5. వికారాబాద్ లోని జర్నలిస్టులకు స్థానికంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలి.నూతన ఎన్నికైన కమిటీ టిడబ్ల్యూజేఎఫ్ వికారాబాద్ జిల్లా నూతన కమిటీ 34 మంది జర్నలిస్టులతో ఎన్నికైంది. అధ్యక్షులు గా టి. రాంచందర్, కార్యదర్శి గా ఎం డీ షఫీ, ఉపాధ్యక్షులు గా ఎ.ఆనంద్,మురళి గుప్తా,కె. కృష్ణ గౌడ్ ,సి. శ్రీనివాస్,కె.పాండు, హఫీజ్, బీమాషాప్ప, సహాయ కార్యదర్శులు గా జి.మాణిక్యం, వెంకట్, బసవరాజ్, కృష్ణ, అనిల్, రాజు, మద్దులపల్లి అనిల్ కుమార్, కోశాధికారిగా బి.ప్రశాంత్ కుమార్ , క్రిడల కార్యదర్శిగా వెంకట్, కార్యవర్గ సభ్యులుగా రమేష్, చంద్రశేఖర్, ఎన్. కుమార్, అజిజ్ అలీ, ఉదయ్, మహేందర్, ఏజాజ్, జగన్, అరుణ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా ఎం రవీందర్, బి సంజీవ్, వెంకట్ రాం రెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా మాసాని వెంకటయ్య తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం కొత్త కమిటీ కి సన్మానం చేశారు.

# బాధిత కుటుంభాల పరామర్శ

### దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి

**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**



తోగుట,ఇటీవల కాలంలో అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందిన కన్గాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూపాల్ రెడ్డి తండ్రి సోమిరెడ్డి మృతి చెందాగ వారి కుటుంభ సభ్యులను తోగుట గ్రామనికి చెందిన కానిస్టేబుల్ రమేష్,చిన్న నాన్న మాక్యాల యాదయ్య మృతి చెందగా వారి కుటుంబా సభ్యులను,జర్నలిస్ట్ నాగరాజు నాన్నమ్మ మృతి చెందగా వారి కుటుంబా సభ్యులను దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం రోజున, పరమర్శించారు,ఈ సందర్బగా అయన మాట్లాడుతు అధైర్య పడవద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ చెరుకు విజయ్ రెడ్డి,అమర్,సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు కన్గల్ సర్పంచ్ పిట్ల సత్తయ్య,తోగుట సర్పంచ్ పాగల శోభ కొండల్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరి నర్సింలు ముదిరాజ్,మాజీ సర్పంచ్ సిలువెరీ రాంరెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయి, నాయకులు శ్రీనాకర్,భారత్ రెడ్డి,ఆదిత్య రెడ్డి,ప్రసాద్ రెడ్డి,పద్మ రెడ్డి,రామస్వామి,ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి,లింగారెడ్డి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు...

# మోడల్ స్కూల్ పరీక్ష ఫలితాలు విడుదల

**సింగరేణి**

తెలంగాణ మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశాలకు నిర్వహించిన ఎంట్రన్స్ ఫలితాలు ఆదివారం విడుదలైనట్లు ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ ఎలియట్ తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశాలకు అర్హత సాధించిన విద్యార్థుల జాబితా ను మోడల్ స్కూల్ నోటీస్ బోర్డుపై ఉంచటం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులు టీసీ, స్టడిసర్టిఫికెట్, కులం ధృవీకరణ, ఆధార్ కార్డు జిరాక్స్‌లు, రెండో పాస్ ఫోటోలతో పాఠశాలను సందర్శించాలని ప్రిన్సిపాల్ కోరారు. నిర్ణిత గడువు లోపే ప్రవేశాలు కల్పన ఉంటుందని తర్వాత మెరిట్ ప్రకారం ఇతర విద్యార్థులకు ప్రవేశాలు కల్పించటం జరుగుతుందన్నారు.


## పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**ఉమ్మడి మెదక్ బ్యూరో**

దుబ్బాక మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ ఐరేని అఖిల -సాయి తేజ గౌడ్ తండ్రి ఐరేని సూర్యప్రకాష్ గౌడ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (జనూ) పదవీ విరమణ మహోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మరి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## మృతి చెందిన డ్రైవర్ రాజేష్ భారీ క్రేన్ వాహనం బోల్తా డ్రైవర్ మృతి



సింగరేణి క్రేన్ వాహనం బోల్తా పడి డ్రైవర్ రాజేష్(40) మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం గాంధీనగర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం జరిగింది. స్థానికుతుల తెల్పిన వివరాలు ప్రకారం టేకులపల్లి మండలం తడికలపూడి గ్రామం నుండి ఖమ్మంకు తరలి వెళ్తుండగా గాంధీనగర్ పెట్రోల్ బంక్ సమీపంలో వాహనం టైర్ పేలి పోయింది. దీంతో అదుపుతప్పిన వాహనం బోల్తా పడటంతో డ్రైవర్ రాజేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు వాహనం పై ఉన్న క్రేన్ యాజమాని సిహెచ్. రామకృష్ణ ఫోన్ నెంబర్ కు విషయం తెలిపారు. నెల రోజు క్రితమే కొత్తగూడెంకు చెందిన రాజేష్ ను క్రేన్ డ్రైవర్‌గా నియమించినట్లు ఓనర్ రామకృష్ణ తెలిపారు. దీనికి సంబంధించి కారేపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని విచారణ చేశారు.

## ఆర్థిక సాయం చేస్తున్న పూర్వ విద్యార్థులు

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**సింగరేణి**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతురాలి కుటుంబానికి పదోతరగతి 2002 బ్యాచ్ విద్యార్థులు అండగా నిలిచారు. సింగరేణి మండలం, మాదారం నిరుపేద కుటుంబానికి చెందిన బత్తుల భాగ్యలక్ష్మి కూలీ పనులకు వెళ్తూ ఇటివల కొత్తలింగాల క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆమె మఅతితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో నెట్టివేయబడింది. మృతురాలు భాగ్యలక్ష్మికి వరుణ్, కీర్తన అనే ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మృతురాలి కుటుంబ నేపథ్యం తెలుసుకున్న 2002 బ్యాచ్ పదో తరగతి మిత్ర బృందం సాయం చేయటానికి ముందుకు వచ్చి రూ.16వేల ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు. దానితో పాటు ఇద్దరు పిల్లలు పదో తరగతి పూర్తి అయ్యేంత వరకు వారికి కావల్సిన పుస్తకాల ఖర్చులను తామే భరిస్తామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో ఉన్న కుటుంబానికి తోడుగా నిలిచిన పూర్వ పదోతరగతి విద్యార్థులు సేవాభావాన్ని గ్రామస్తుచలు కొనియాడారు.

## పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఉమ్మడి మెదక్**



దుబ్బాక మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ ఐరేని అఖిల -సాయి తేజ గౌడ్ తండ్రి ఐరేని సూర్యప్రకాష్ గౌడ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (జనూ) పదవీ విరమణ మహోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ,దుబ్బాక మున్సిపాలిటీ 6 వార్డు ఇంచార్జ్ ఫిట్లా స్వామి,17 వార్డు ఇంచార్జ్ కంచర్ల శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల గుర్తింపు కమిటీ తొలి సమావేశం

**కేశవరావు నేతృత్వంలో కీలక చర్చలు**

**ఉద్యమకారుల గుర్తింపుకు నాలుగు కేటగిరీల ప్రతిపాదనలు**

**జిల్లాల వారీగా అభిప్రాయ సేకరణకు కమిటీ నిర్ణయం**





**హైదరాబాద్, మే 17:**
తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం కేశవరావు నేతృత్వంలో జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారికి గుర్తింపు కల్పించే అంశంపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు అధికారికంగా కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమావేశంలో సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. అమరవీరుల జ్యోతి వద్ద ఉన్న కార్యాలయాన్ని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కార్యాలయంగా ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే అమరవీరుల గుర్తింపుపై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి సూచనలు, అభిప్రాయాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ఉద్యమకారుల సంయుక్త కార్యాచరణ కమిటీ, 1969 ఉద్యమకారులు, ఉద్యోగ సంఘాలు, కళాకారుల సంఘాలు, సబ్బండ వర్గాల జేఏసీలు, న్యాయవాదుల సంఘాలు, వివిధ జిల్లాల్లో ఏర్పడిన ఉద్యమ సంస్థల నుంచి కూడా ప్రతిపాదనలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు జిల్లా పర్యటనలు నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. క్షేత్రస్థాయిలో విస్తృతంగా చర్చలు జరిపి అన్ని వర్గాల అభిప్రాయాలు సేకరించనున్నట్లు వెల్లడించింది. ఉద్యమకారులను గుర్తించేందుకు నాలుగు కేటగిరీలుగా విభజించాలని కమిటీ ప్రతిపాదించింది. ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యం, గాయపడిన వారికి రెండో ప్రాధాన్యం, జైలుకు వెళ్లినవారు లేదా కేసులు ఎదుర్కొన్నవారికి మూడో కేటగిరి, క్షేత్రస్థాయిలో ఉద్యమం చేసినవారికి నాలుగో కేటగిరి ఇవ్వాలని సూచించింది. ఉద్యమంలో భాగమైన పౌరసమాజ ప్రతినిధులు, 1969, 1972, 1996 ఉద్యమాల్లో పాల్గొన్న వారితో కూడా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారుల ఎంపిక జరుగుతుందని, గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని కమిటీ స్పష్టం చేసింది

# రష్యాపై ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడి

**భారతీయ కార్మికుడితో సహా నలుగురు మృతి**

**మరో ముగ్గురు భారతీయులు గాయపడిన ఘటన**

**భారత రాయబార కార్యాలయం స్పందన**



**మాస్కో, మే 17**
రష్యాపై ఉక్రెయిన్ భారీ స్థాయిలో డ్రోన్ దాడులకు పాల్పడిన ఘటన అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ దాడుల్లో భారతీయ కార్మికుడితో సహా నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో ముగ్గురు భారతీయ కార్మికులతో పాటు పలువురు గాయపడినట్లు రష్యాలోని భారత రాయబార కార్యాలయం ధృవీకరించింది. దాడి జరిగిన ప్రాంతాన్ని భారత రాయబార కార్యాలయ అధికారులు సందర్శించినట్లు సమాచారం. గాయపడిన భారతీయ కార్మికులను ఆసుపత్రిలో పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయం అందించేందుకు స్థానిక అధికారులు, సంబంధిత సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు రాయబార కార్యాలయం తెలిపింది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిపట్ల భారత రాయబార కార్యాలయం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. గాయపడిన వారికి వైద్య సహాయం, ఇతర అవసరాల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. భారతీయ కార్మికుల భద్రతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా ఆదివారం తెల్లవారుజామున ఉక్రెయిన్ రష్యాపై భారీ స్థాయిలో డ్రోన్ దాడులు చేపట్టినట్లు రష్యా అధికారులు తెలిపారు. మాస్కో రాజధానితో పాటు పలు సమీప ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు వెల్లడించారు. ఈ దాడులు దేశవ్యాప్తంగా భయాందోళనలు సృష్టించినట్లు సమాచారం. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా ఉక్రెయిన్ డ్రోన్లను అడ్డుకున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రాజధాని మాస్కో వైపు దూసుకొచ్చిన సుమారు 81 డ్రోన్లను వాయు రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని మాస్కో మేయర్ సెర్గీ సోబియానిన్ తెలిపారు. ఈ దాడుల కారణంగా పలు నివాస భవనాలు, మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నట్లు అధికారులు వెల్లడించారు. మాస్కో ప్రాంతంతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో కూడా నష్టం సంభవించినట్లు సమాచారం. రష్యా--ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నీట్ లీకేజీపై మోదీని ప్రశ్నించిన రాహుల్

**విద్యాశాఖ మంత్రి రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్**

**వరుస పేపర్ లీకేజీలపై కేంద్రంపై తీవ్ర విమర్శలు**

**మోదీ మౌనంపై ప్రశ్నల వర్షం కురిపించిన ప్రతిపక్ష నేత**



**న్యూఢిల్లీ, మే 17:**
దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం మరోసారి రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ, నీట్ పరీక్షల నిర్వహణలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పేపర్ లీకేజీ ఘటనల తర్వాత కూడా కేంద్రం సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపిస్తోందని, విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వానికి బాధ్యత ఉండాలని సూచించారు. గతంలో జరిగిన నీట్ పరీక్షల్లో కూడా పేపర్ లీకేజీ కారణంగా తీవ్ర వివాదాలు తలెత్తాయని రాహుల్ గుర్తు చేశారు. నీట్ 2024లో పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దు అయిందని, ఆ సమయంలో సీబీఐ విచారణ చేపట్టారని పేర్కొన్నారు. ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారని, కానీ మూల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయారని విమర్శించారు. ఇప్పుడు నీట్ 2026లో కూడా అదే పరిస్థితి పునరావృతం కావడం ఆందోళనకరమని అన్నారు. పేపర్ లీక్ జరిగినప్పటికీ సంబంధిత మంత్రిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రతి సారి విచారణలు, కమిటీలు ఏర్పాటు చేయడం తప్ప కేంద్రం అసలు సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యల్లో ప్రధాని మోదీని నేరుగా ప్రశ్నించారు. వరుసగా పేపర్ లీక్ ఘటనలు ఎందుకు జరుగుతున్నాయి..? పరీక్షల వ్యవస్థలో లోపాలు ఎక్కడ ఉన్నాయో ప్రభుత్వం ఎందుకు గుర్తించలేకపోతోంది..? విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశంపై ప్రధాని ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. ఇక వరుసగా పేపర్ లీకేజీలు జరుగుతున్నప్పటికీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఎందుకు బాధ్యత వహింపజేయడం లేదని నిలదీశారు. పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో నమ్మకం దెబ్బతింటోందని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల పాటు శ్రమించి పరీక్షలకు సిద్ధమవుతుంటే, ఇలాంటి ఘటనలు వారి మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం ఇప్పటికే దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే తదుపరి నిర్ణయాలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ..




చెక్కు పంపిణీ చేస్తున్న దృశ్యం

**దౌల్తాబాద్, మే 17**
మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన గడ్డం బాలరాజుకు సీఎం సహాయ నిధి రూ.60 వేలు మంజూరి కాగా ఆ చెక్కును ఆదివారం పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సరుగారి యాదవ్ రెడ్డి, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గడ్డం నాగరాజు చేతుల మీదుగా చెక్కును అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్న బాధితులను సీఎం ఆర్ ఎఫ్ ఎంతో ఆదుకుంటోందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్ గౌడ్, మండల వికలాంగుల అధ్యక్షుడు నర్సింలు, లక్ష్మినారాయణ, గడ్డం స్వామి, కరుణాకర్, బగ్గీ సురేష్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు షురూ...



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**దౌల్తాబాద్, మే 17**
కోనాయిపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనులు చేపదుతున్నా మన్నారు.ఇందులో ఉప సర్పంచ్ స్వాములు, వార్డు సభ్యులు గాజుల పుష్ప, కలాలి కలవ్వ, పొన్నాల స్వామి,గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## ఆవుల ధృవీకరణపై ఎమ్మెల్యే వ్యాఖ్యల దుమారం

**బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై రాజకీయ రచ్చ**

**ఆవుల జనన ధృవీకరణ పత్రాలపై కొత్త వివాదం**

**వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టిన టీఎంసీ**



**కోల్‌కతా, మే 17**
పశువుల రవాణా అంశంపై పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆవుల జనన ధృవీకరణ పత్రాలు చూపించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బీజేపీ ఎమ్మెల్యే రేఖా పాత్ర చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ చర్చకు దారితీశాయి. ఈ వ్యాఖ్యలను తృణమూల్ కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. శనివారం హింగల్‌గంజ్ పరిధిలోని లెబుఖాలి ప్రాంతంలో పశువులను తరలిస్తున్న ఒక వాహనాన్ని ఎమ్మెల్యే రేఖా పాత్ర అడ్డుకున్నట్లు సమాచారం. వాహనంలోని పశువులను కిందకు దించి రోడ్డు పక్కన చెట్టుకు కట్టించి వాటికి గడ్డి, నీరు ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ పశు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తమ పార్టీ నాయకత్వం ఆదేశించిందని రేఖా పాత్ర తెలిపారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే 14 ఏళ్లలోపు ఉన్న పశువులను వధించకూడదనే నిబంధనలు అమలులో ఉన్నాయని ఆమె వివరించారు. ఎవరైనా పశువులను అక్రమంగా రవాణా చేస్తే వాటికి సంబంధించిన వివరాలు అడుగుతామని చెప్పారు. ఈ క్రమంలో ఆవుల జనన ధృవీకరణ పత్రాలు చూపించాలని కోరుతామని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై తృణమూల్ కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఆవులకు జారీ చేసిన జనన ధృవీకరణ పత్రాలను చూపించగలరా అని టీఎంసీ నేతలు ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ ప్రయోజనాల కోసమే చేస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలతో ఇప్పుడు పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. పశువుల రవాణా, అక్రమ వ్యాపారం, చట్టాల అమలు అంశాలపై రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా బ్యూరో మే17( మీడియా టుడే)**



ములుగు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (18/05/2026)రోజున జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో వివిధ శాఖలు సమన్వయంతో చేపట్టే సహాయక చర్యలు, రెస్క్యూ బృందాల పనితీరు విధానాన్ని తెలియజేప్పే మాక్ ఎక్సర్సైజ్ (డ్రిల్ )ను నగరంలోని పలు ప్రాంతాలలో సోమవారం నిర్వహిస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యధావిధిగా ములుగు కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## నగరంపల్లి లో ఘనంగా బోనాల పండుగ

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**



**భూపాలపల్లి / మీడియా టుడే మే 17**

గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మొదట గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా తరలి వెళ్లారు. గ్రామంలోని భూలక్ష్మి, మా లక్ష్మి. పోచమ్మ దేవాలయం, పెద్దమ్మ తల్లి ఆలయం, బీరన్న గుడి వద్ద యాదవ కులస్థులు గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని గ్రామ వీధుల గుండా ఊరేగింపు కొనసాగింది. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ శాంతి, ప్రజల ఆయురారోగ్యాలు, పంటల సమృద్ధి కోసం బోనాల పండుగ నిర్వహించినట్లు శ్రీకృష్ణ యాదవ సంఘ సభ్యులు వంగ కుమారస్వామి యాదవ్ పెద్ద గొల్ల గొర్రె ఎల్లయ్య యాదవ్ సారగొల్ల లు తెలిపారు.

## నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు..

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి మీడియా టుడే మే 17:**

18వ తేదీ సోమవారం కాళేశ్వరంలో నిర్వహించనున్న నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మాక్ డ్రిల్ మరియు సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించిన కార్యక్రమాల్లో జిల్లా అధికారులు పాల్గొనాల్సి ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత కార్యక్రమాల దృష్ట్యా అధికారులు అందుబాటులో ఉండరని, కాబట్టి ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం దరఖాస్తులు ఇచ్చేందుకు రావొద్దని ఆయన సూచించారు.

## ప్రతిభా పురస్కారాలు అందుకున్న మోడల్ స్కూల్ విద్యార్థులు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 17 :**

ఇల్లంతకుంట మండలం లోని తెలంగాణ మోడల్ స్కూల్ రహీంఖాన్ పేట్ లో చదివిన పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా గౌరవ ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమా అగర్వాల్, గౌరవ జిల్లా విద్యాధికారి గారి చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు.194 మోడల్ స్కూల్ లలో తెలంగాణ మోడల్ స్కూల్ రహీంఖాన్ పేట విద్యార్థిని మెడకొక్కుల హర్షిణి 600 మార్కులకు గాను 588 మార్కులు సాధించి మొదటి స్థానం, రాష్ట్ర స్థాయిలోని ప్రభుత్వ పాఠశాలల లో 8 వ స్థానంలో నిలవడం జరిగింది. విద్యార్థిని మెడకొక్కుల హర్షిణి గౌరవ ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ మరియు గౌరవ కలెక్టర్ శ్రీమతి గరిమా అగర్వాల్ గారి చేతుల మీదుగా నగదు పురస్కారం రూ. 10,000 మరియు మెమంటో అందుకున్నారు. 565 పైన మార్కులు వచ్చిన 19 మంది విద్యార్థులు ప్రశంసా పురస్కారం గౌరవ కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఇంతటి ఘన విజయాన్ని అందించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు అభినందించారు.

# చిట్యాల ప్రెస్ క్లబ్--2 నూతన కమిటీ అధ్యక్షుడిగా శీలపాక ప్రణీత్




**భూపాలపల్లి /చిట్యాల మీడియా టుడే మే 17**

భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం గౌరవ అధ్యక్షులు కట్కూరి మొగిలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ క్లబ్--2 ఎన్నికల్లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా శీలపాక ప్రణీత్ కుమార్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులు జీడి సురేష్, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల ఓదెలు, కోశాధికారి పాముకుంట్ల చందర్, సహాయ కార్యదర్శి చింతల అశోక్, ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గుర్రపు తిరుపతి, మైదం మహేష్, జన్నె యుగేందర్, చింతల కృష్ణ స్వామి. శ్రీకాంత్.ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శీలపాక ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవికి ఎన్నుకున్న ప్రెస్ మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరించి, నిజాయితీతో నిబద్ధతతో పని చేస్తానని హామీ ఇచ్చారు.ప్రెస్ అనేది సమాజానికి కళ్ళు, చెవులు, గొంతుగా పనిచేసే శక్తి అని పేర్కొన్న ఆయన, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే వారధిగా నిలబడతానన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే మౌనం వహించకుండా, నిజం కోసం నిర్భయంగా నిలబడతానని స్పష్టం చేశారు.ప్రెస్ మిత్రులందరినీ ఐక్యంగా తీసుకుని ప్రెస్ క్లబ్‌ను మరింత బలంగా, గౌరవంగా ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. తమపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటానని ఆయన పేర్కొన్నారు.

# నీట్ లీకులపై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

**ఏఐవైఎఫ్ - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో "నీట్ పేపర్ లీకులు -- ప్రభుత్వ విద్యపై దాడి" సదస్సు**




**న్యూ ఢిల్లీ, మే 17 (మీడియా టుడే ప్రతినిధి):**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్–2026 పేపర్ లీకులు, పోటీ పరీక్షల అవ్యవస్థ, ప్రభుత్వ విద్యపై జరుగుతున్న దాడులపై అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్), అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ సమితుల సంయుక్త ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలోని సీపీఐ కేంద్ర కార్యాలయం ఎస్‌వీ ఘాటే హాల్, అజయ్ భవన్‌లో "నీట్ పేపర్ లీకులు – ప్రభుత్వ విద్యపై దాడి" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాజ్యసభ సభ్యులు, సీపీఐ జాతీయ కార్యదర్శి పి. సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా, ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ రంగరాజ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ ఘటన దేశ విద్యా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందనే విషయాన్ని బహిర్గతం చేసిందన్నారు. 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పోటీ పరీక్షల్లో వరుసగా జరుగుతున్న లీకులు, అవినీతి, అక్రమాలపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నీట్ విధానం పేద, గ్రామీణ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తోందని, కార్పొరేట్ కోచింగ్ మాఫియాలకు లాభాలు చేకూర్చేలా వ్యవస్థ నడుస్తోందని ఆరోపించారు. విద్యను హక్కుగా కాకుండా వ్యాపార వస్తువుగా మార్చే విధానాలను తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ శక్తులకు విద్యారంగాన్ని అప్పగించే కుట్రను దేశ యువత ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని హెచ్చరించారు. నీట్‌ను రద్దు చేసి, పారదర్శకమైన, సమాన అవకాశాలు కలిగిన విద్యా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జేఎన్‌యూ అసోసియేట్ ప్రొఫెసర్ అజయ్ గుడావర్తి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఉన్నత విద్య రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుటిల ప్రయత్నంలో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ–2020)ను తీసుకువచ్చిందని విమర్శించారు. విద్యను హక్కుగా కాకుండా మార్కెట్ సరుకుగా మార్చే విధానాలు అమలు చేస్తున్నారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. నీట్ వంటి కేంద్రీకృత పరీక్షలు, వరుస ప్రశ్నపత్రాల లీకులు విద్యా వ్యవస్థలో సృష్టించిన సంక్షోభానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ అరుణ్ కుమార్, డాక్టర్ శరవణన్ కుమార్, ఏఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యులు హరీష్ బాలా, కల్లూరు ధర్మేంద్ర, నేర్లకంటి శ్రీకాంత్, యుగంధర్, సంతోష్, సాగర్, ధీరందర్, రాకేష్, చరణ్ జీత్, ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యులు లక్ష్మణ్, మణికంఠ, నాసర్ జీ, వలరాజు, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల వేగవంతానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు

**- 45 వేల గన్నీ సంచుల పంపిణీ.. అదనపు లారీలు, ట్రాక్టర్ల ఏర్పాటు**



**మహబూబ్‌నగర్, మే 17 ( మీడియా టుడే ప్రతినిధి )**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జిల్లా అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలను చేపడుతున్నారు. అకాల వర్షాల నేపథ్యంలో పి.పి.సి కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం బస్తాల రవాణా కోసం అదనపు లారీలు, ట్రాక్టర్లను ఏర్పాటు చేసి తరలింపును వేగవంతం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గన్నీ సంచుల సరఫరా, హమాలీల నియామకం, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 45 వేల గన్నీ సంచులను సరఫరా చేసినట్లు అధికారులు తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ ఆదివారం జడ్చర్ల కాటన్ మార్కెట్ యార్డును సందర్శించి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేయాలని, గన్నీ సంచులు సమృద్ధిగా నిల్వ ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన మొక్కజొన్నను వెంటనే సమీప గోదాములకు తరలించేలా లారీలు, ట్రాక్టర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు తాగునీరు, నీడ తదితర మౌలిక వసతులు కల్పించాలని, కొనుగోలు అనంతరం వెంటనే రసీదులు అందజేసి ఒపిఎంఎస్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.యం రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి గంప శ్రీనివాస్‌తో కలిసి అడ్డాకుల మండలంలోని బాలీద్‌పల్లి, కన్మనూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం బస్తాలను వెంటనే ట్రాక్టర్ల ద్వారా తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. కన్మనూర్ కేంద్రానికి ఆర్టీవో శాఖ ద్వారా ప్రత్యేకంగా ఒక లారీని ఏర్పాటు చేసి ధాన్యాన్ని రైస్ మిల్లులకు వేగంగా తరలించేలా చర్యలు చేపట్టారు. అలాగే మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాలకు అదనపు ట్రాక్టర్లను ఏర్పాటు చేసి ధాన్యం రవాణాను వేగవంతం చేయాలని అడ్డాకుల ఎ.పి.యంను ఆదేశించారు.రవాణా వాహనాల కొరతను అధిగమించేందుకు మహబూబ్‌నగర్ నుంచి ఏడు లారీలు, అడ్డాకుల చెక్‌పోస్ట్ నుంచి ఐదు లారీలను సమీకరించి సమీప కొనుగోలు కేంద్రాలకు పంపించారు. గన్నీ సంచుల కొరతను నివారించేందుకు వేముల, నందిపేట్, కొమిరెడ్డిపల్లి, భూత్పూర్, మద్దిగట్ల, కరివేన, జనంపేట్, పొన్నకల్, బాలీద్‌పల్లి కేంద్రాలకు తలా ఐదు వేల గన్నీ సంచులను సరఫరా చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## పాలమూరు విద్యారంగంలో మరోసారి తన ఆధిపత్యాన్ని నిరూపించిన రిషి...

**ఏప్సెట్ - 2026 ఫలితాలలో రిషి విద్యార్థుల అద్భుత ఫలితాలు..**

మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి: పాలమూరు విద్యారంగంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ ముందుకు సాగుతున్న రిషి జూనియర్ కళాశాల, ఎఫ్సెట్ – 2026 ఫలితాలలో మరోసారి అత్యుత్తమ ఫలితాలు సాధించి ఘన విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్ర కార్పొరేట్ కళాశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థులను ఉన్నత ర్యాంకుల దిశగా నడిపిస్తున్న రిషి విద్యాసంస్థలు ఈ ఏడాది కూడా అద్భుత ఫలితాలతో పాలమూరు జిల్లాకు గర్వకారణంగా నిలిచాయి. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో 1000 లోపు 11 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి కళాశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారు. సమీరా బేగం రాష్ట్ర స్థాయిలో 180వ ర్యాంకు, అమూల్య 221, నందిని రెడ్డి 348, మనస్విత 404, నుజత్ 446, హఫ్స మోహిన్ 457, మాలిహా తహనీయత్ 684, భావన 723,అదిబా మైహిస్ 725, ప్రసన్న లక్ష్మి 895, సాయి శ్రీ 1000, రూపశ్రీ 1006 ర్యాంకులు సాధించి సత్తా చాటారు.అలాగే ఇంజనీరింగ్ విభాగంలో కూడా రిషి విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. కిరణ్ 1109, నరహరి 1213, సయ్యద్ మిస్బవుద్దీన్ 1801, కిషోర్ కుమార్ 1951, సంతోష్ 2456, జ్యోతిర్నాథ్ 2513 రాష్ట్ర ర్యాంకులు సాధించి కళాశాల ప్రతిష్టను మరింత పెంచారు.



అదనంగా అనేక మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ వెంకటయ్య మరియు చైర్‌పర్సన్ చంద్రకళ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ వెంకటయ్య చైర్‌పర్సన్ చంద్రకళ ప్రత్యేకంగా అభినందించి, వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, విద్యార్థుల కృషి ఫలితంగానే ఈ అద్భుత విజయాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ భూపాల్ రెడ్డి , అకాడమిక్ డీన్ కళ్యాణ్ బాబు ప్రిన్సిపల్స్ రాఘవేంద్రరావు , వెంకటరత్నం ప్రసన్న , అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికాలో మెరిసిన నర్సంపేట యువతి ప్రజ్వల

**ఫోరెన్సిక్ సైబర్ సెక్యూరిటీలో మాస్టర్స్ పట్టా సాధన**

**న్యూ జెర్సీ సెయింట్ పీటర్స్ యూనివర్సిటీలో ప్రతిభ చాటిన పెద్దారపు ప్రజ్వల**



**వరంగల్ జిల్లా బ్యూరో మే 17,మీడియా టుడే.**
నర్సంపేట పట్టణానికి చెందిన పెద్దారపు ప్రజ్వల అమెరికాలోని న్యూ జెర్సీ రాష్ట్రంలో గల ప్రతిష్ఠాత్మక సెయింట్ పీటర్స్ యూనివర్సిటీలో ఫోరెన్సిక్ సైన్స్ –సైబర్ సెక్యూరిటీ విభాగంలో మాస్టర్స్ పట్టా సాధించి ప్రతిభ కనబరిచారు. యూనివర్సిటీ నిర్వహించిన పట్టాభిషేక కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా డిగ్రీ పట్టా అందుకొని ఘన సత్కారం పొందారు.ప్రజ్వల సాధించిన ఈ విజయం నర్సంపేట ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. విదేశాల్లో ఫోరెన్సిక్ సైన్స్ మరియు సైబర్ సెక్యూరిటీ వంటి ప్రత్యేక రంగంలో మాస్టర్స్ పట్టా పొందిన అరుదైన తెలుగు విద్యార్థుల్లో ప్రజ్వల ఒకరిగా గుర్తింపు పొందుతున్నారు. ప్రజ్వల తన ప్రాథమిక విద్యను నర్సంపేటలో ఏడవ తరగతి వరకు పూర్తి చేయగా, ఇంటర్మీడియట్ విద్యను వరంగల్‌లో అభ్యసించారు. అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని మధురలో ఫోరెన్సిక్ సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. చిన్ననాటి నుంచే ఫోరెన్సిక్ రంగంపై ఆసక్తి పెంచుకున్న ఆమె ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లి న్యూ జెర్సీలోని సెయింట్ పీటర్స్ యూనివర్సిటీలో ప్రవేశం పొందారు. అక్కడ ఫోరెన్సిక్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో విశేష ప్రతిభ కనబరిచి మాస్టర్స్ పట్టా సాధించడం కుటుంబ సభ్యులతో పాటు నర్సంపేట ప్రజలను ఆనందంలో ముంచెత్తింది. ఈ సందర్భంగా ప్రజ్వల తల్లిదండ్రులు పెద్దారపు రమేష్, రాధ తమ కుమార్తె విజయంపై హర్షం వ్యక్తం చేశారు. బంధువులు, స్నేహితులు మరియు స్థానిక ప్రముఖులు ప్రజ్వలకు అభినందనలు తెలియజేస్తున్నారు. సాంకేతిక రంగంలో యువత ముందుకు రావాలని, పట్టుదలతో కృషి చేస్తే అంతర్జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించవచ్చని ప్రజ్వల నిరూపించారని పలువురు అభిప్రాయపడ్డారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 17**
జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు అన్నారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి, చెన్నూరు మండలాలలోని ఏ ఎం వి గోదాములు, జైపూర్ మండలం రామారావుపేట లోని సుముఖ గోదామును అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా గోదాములకు తరలించడం జరుగుతుందని, గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. వరి ధాన్యం దిగుమతిని త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని తెలిపారు.అనంతరం కోటపల్లి మండలం శంకర్ పూర్ లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ రాఘవేంద్ర, సి.ఐ. లతో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతూ రైతులుతేమ శాతం చూసుకొని, తాలు, తప్ప, ఎలాంటి మట్టి గడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో రైతులు ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 17**
శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు కర్ణాటక గాత్ర కచేరి మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. బెంగళూరు నుండి విచ్చేసిన ఫణిరాజ్ శివశంకర్ తన గాత్ర కచేరి లో గణేశా ప్రార్థన, అమ్మవారి పాటలు, అన్నమాచార్య కీర్తనలు, రామదాసు కీర్తనలు, త్యాగరాజ కృతులను ఆలపించారు. మహబూబ్ నగర్ కి చెందిన కూచిపూడి నాట్య గురువులు శ్రీమతి అనూష గారి శిష్య బృందం ప్రదర్శనలో శ్రీవిఘ్న రాజాం భజే, పుష్పాంజలి, గణపతి తాళం, చంద్రచూడా, అదిగో అల్లదిగో, శివ కృతి, శ్రీ హరి స్తోత్రం, శివకామ సుందరి, అయిగిరినందిని మొదలైన అంశాలను నయనాత్మిక, జోవిత, శివాత్మిక, సాయి తరుణి, హారిణి , హిమవర్షిణి, ప్రతిజ్ఞ, సాయి మోక్ష, సున్నిత, శ్రీజ, మౌనిక, సుస్మిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఘనంగా ముగిసిన విద్యా వారోత్సవాలు



**మంథని, మే 17 (మీడియా టుడే):**
మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” విద్యా వారోత్సవాల 7వ రోజు ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఇన్స్టిట్యూషనల్ అకాడమిక్ ఎక్సలెన్స్, వ్యాలిడిక్టరీని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజ మాట్లాడుతూ విద్యా వారోత్సవాలను నిర్వహించడం వలన కళాశాల నిర్వహణలో పూర్వ విద్యార్థులను,తల్లిదండ్రులను ప్రోత్సహించడం ద్వారా కళాశాల గుర్తింపుకు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. కళాశాల మెరిట్ విద్యార్థుల వివరాలను తెలియజేయడం ద్వారా కళాశాల పట్ల గౌరవం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాదాడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల ఏర్పాటుకు జరిగిన కృషిని గురించి వివరించారు. అనంతరం కళాశాల నుండి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను, పీజీ, బీఈడీ, ఉన్నత విద్యాభ్యాసానికై వివిధ యూనివర్సిటీలలో సీటు పొందిన విద్యార్థులను, గత సంవత్సర కళాశాల టాపర్లను శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేశారు. అలాగే పూర్వ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ను, సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండెల మారుతి, బెజ్జంకి డిసెంబర్, సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ పరిషయ్య, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.



# బోరింగ్ మరమ్మత్తు చేసిన సర్పంచ్



**ఆసిఫాబాద్ మీడియా టుడే మే17**
చింతలమానేపల్లి మండలం లోని కర్జవెల్లి గ్రామ ప్రజలకు నిరంతర తాగునీటి సౌకర్యం అందించాలనే ఉద్దేశంతో సర్పంచ్ చౌదరి నారాయణ ఆధ్వర్యంలో బోరింగ్ మరమ్మత్తు పనులు చేపట్టినరూ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే దిశగా గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుంది.గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ,ప్రజల అవసరాలే మా బాధ్యత గ్రామ అభివృద్ధే మా లక్ష్యం అన్నారు.

# నిర్వహణలో నిర్లక్ష్యం... ప్రయాణికుల్లో నిరుత్సాహం..

**నీడనీయని గ్రీన్ పరదా**



**రాయికల్–మీడియా టుడే–మే 17:**
రాయికల్ బస్టాండ్లో ప్రయాణికులకు నీడ కోసం మున్సిపల్ ఆధ్వర్యంలో గ్రీన్ పరదా వేశారు. ప్రస్తుతం పరదా గాలికి పడిపోయి ప్రయాణికులకు నీడ ఇవ్వటం లేదు. ఎండలు తీవ్ర తరం దాల్చి నీడ సరిగా లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో యువకులు గ్రీన్ పరదా వేసి దాని నిర్వహణ చేశారు. ప్రస్తుతం మున్సిపల్ తరపున వేసిన పరదా నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పాలక వర్గం షెడ్ వేసి శాశ్వత పరిష్కారం చేసేంత వరకూ....పరదా సరిగా చేసి నీడ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 18 నుండి23 వరకు యువజన వారోత్సవాలు

**జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే17:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా జిల్లాలో ఈ నెల 18 నుంచి 23 వరకు యువజన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడలు శాఖ అధికారి చిర్ర రఘు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 18న “ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ మారథాన్ అండ్ ఫిసికల్ లీటరసీ ”జిల్లా “స్థాయి మరియు ప్రతి మండలస్థాయిలో నిర్వహించడంజరుగు తుందన్నారు. జిల్లా స్థాయి లో మారథాన్ హనుమాన్ టెంపుల్ నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ఉదయం 7 గంటలకు ప్రారంభమవు తుందన్నారు. అదేవిధంగా నిర్వహించే వివిద కార్యక్రమాలకు అధిక సంఖ్య లో క్రీడ కారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువతి యువకులు, పాల్గొనాలని ఆయన కోరారు.

# ఘనంగా రవికుమార్ జన్మదిన వేడుకలు

**రంగనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**ప్రజాసేవకే నా జీవితం అంకితం**

**శేర్లింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్”**




**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 17**
ప్రజాసేవ చేయడానికి నా జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు శేరిలింగంపల్లి బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవి కుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా గోపనపల్లి లోని రంగనాథ స్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించారు, ప్రజాసేవలో ప్రజలకు మరింత చెరువు గా ఉండి ప్రజల సమస్యలపై తన వానిని వినిపించాలని ఆకాంక్షించారు. గచ్చిబౌలి తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేసే నాయకుడని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తమ అభిమాన నాయకునికి శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103